జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 22 మే 2026 పేజీలు : 8



## ఆధునిక భారత నిర్మాతకు కాంగ్రెస్ ఘన నివాళి






# తస్మాత్ జాగ్రత్త
# భగ్గుమంటున్న ఎండలు

### 46 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు.. మధ్యాహ్నం సమయంలో ఎండ ప్రభావం తీవ్రం
### ఉదయం నుంచే వేడెక్కుతున్న వాతావరణం.. రెడ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

భగ్గుమంటున్న ఎండల కారణంగా జనజీవనం అతలాకుతలం అవుతోంది. వారం పదిరోజులుగా ఎండ తీవ్రత అధికంగా ఉంటుండటంతో ప్రజలు బెంబేలెత్తుతు న్నారు. విపరీతమైన దాహార్తితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సూర్య ప్రతాపం కారణంగా మధ్యాహ్నం సమయంలో ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలంటేనే ప్రజలు జంకాల్సిన పరిస్థితులు నెలకొన్నా యి. జిల్లాలో క్రమేపీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణశాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావద్దని నిపుణులు హెచ్చరించారు.


## కుమ్మరుల సమస్యలపై కలెక్టర్ సానుకూల స్పందన



జిల్లాలోని కుమ్మరుల జీవనో పాధి అభివృద్ధికి జిల్లా యం త్రాంగం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హామీ ఇచ్చారు. గురువారం కలెక్టరే ట్‌లో కుమ్మర సంఘం ప్రతిని ధులతో నిర్వహించిన సమా వేశంలో వారి సమస్యలను ఓపికగా విన్న ఆయన, పరి ష్కారానికి తక్షణ చర్యలు

## జొన్నలను మద్దతు ధరకే విక్రయించాలి

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులు తాము పండించిన జొన్న పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకే విక్రయించుకోవాలని, దళారు లను నమ్మి నష్టపోవద్దని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు.



# ఆధునిక భారత నిర్మాతకు కాంగ్రెస్ ఘన నివాళి

## వాంకిడి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ






**ఆసిఫాబాద్ మే 21 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుర్నులే నారాయణ మాట్లాడుతూ ఆధునిక భారతానికి పునాదులు వేసిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ చివరి క్షణం వరకు దేశ సేవకే అంకితమయ్యారని పేర్కొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మండోకర్ అనిల్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జాబోరే గణేష్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, మండల కోశాధికారి సెండే హనుమంతు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుర్నులే మెంగజీ, జిల్లా కార్యదర్శి రేపాక నాగభూషణం, సమేల సర్పంచ్ వద్దురే సంతోష్, బాంబర సర్పంచ్ బెండరే కృష్ణాజీ, జైతపూర్ గ్రామ అధ్యక్షుడు కొలె పత్రు, మాజీ ఉపసర్పంచ్ సెల్యట్కార్ పేంటు, కాంగ్రెస్ నాయకులు డికొండ మహేష్, జడే సోమా, పోశెట్టి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సోలార్ ఎనర్జీ నిల్వతో సింగరేణికి సిరులు

**మిగులు సోలార్ విద్యుత్ కు విలువ తెచ్చిన సింగరేణి మిగులు సోలార్ విద్యుత్ నిల్వ చేస్తున్న బీఈఎస్ఎస్**

**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో రాష్ట్రంలోనే తొలి అతిపెద్ద ప్రాజెక్టు సింగరేణిలో ఏర్పాటు**

**నాలుగు నెలల్లోనే సత్ఫలితాలు... బీఈఎస్ఎస్తో రూ.26 లక్షల ఆదా**




**మంచిర్యాల, 21, మే (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ (బీఈఎస్ఎస్) సత్ఫలితాలను ఇస్తోంది. పగటిపూట ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని మిగులు విద్యుత్తును ఉచితంగా గ్రిడ్‌కు అందించకుండా బ్యాటరీల్లో నిల్వ చేసి, అవసరమైన సమయంలో వినియోగించుకోవడం ద్వారా సింగరేణి సంస్థకు గణనీయమైన ఆర్థిక లాభం చేకూరుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ . రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు నాలుగు నెలల క్రితం మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సింగరేణి సోలార్ ప్లాంట్‌కు అనుబంధంగా ఒక మెగావాట్ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకోసం సుమారు 2.5 కోట్లను సింగరేణి యాజమాన్యం వెచ్చించింది. రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తుండగా, సింగరేణి సంస్థ కూడా పునరుత్పాదక ఇంధన రంగంలో ముందంజలో నిలుస్తోంది. ప్రస్తుతం సంస్థ 8 ప్రాంతాల్లో మొత్తం 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. వీటిలో 147 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లు ఓపెన్ యాక్సెస్ కింద ఉండగా, మిగిలిన 98.50 మెగావాట్ల ప్లాంట్లు ఇన్‌హౌజ్ ప్లాంట్లుగా తెలంగాణ విద్యుత్ గ్రిడ్‌లకు అనుసంధానించబడ్డాయి. ఇన్‌హౌజ్ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును స్థానిక అవసరాలకు వినియోగించిన తర్వాత మిగిలే విద్యుత్తుకు డిస్కంలు ఎటువంటి చెల్లింపులు చేయకపోవడంతో, ఆ విద్యుత్తు ఉచితంగానే గ్రిడ్‌కు వెళ్లేది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణి సంస్థ రాష్ట్రంలోనే తొలిసారిగా మందమర్రి ప్లాంట్‌లో బీఈఎస్ఎస్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసింది. మందమర్రిలోని 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రస్తుతం మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల గనులు, కాలనీలకు అవసరమైన విద్యుత్తును సరఫరా చేస్తోంది. స్థానిక అవసరాలకు మించి మిగిలే విద్యుత్తును జనవరి నెల నుంచి బీఈఎస్ఎస్ ద్వారా నిల్వ చేయడం ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు 3 లక్షల 35 వేల 485 యూనిట్ల మిగులు విద్యుత్తును బ్యాటరీల్లో నిల్వ చేసి అవసరమైన సమయంలో వినియోగించడం ద్వారా సింగరేణి సంస్థకు రూ.25 లక్షల 66 వేల 460 ఆర్థిక లాభం చేకూరింది. కేవలం ఒక మెగావాట్ సామర్థ్యం గల బీఈఎస్ఎస్ యూనిట్ ద్వారానే ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్తు ఆదా కావడం విశేషమని సింగరేణి యాజమాన్యం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ ప్రాజెక్టు విజయవంతం కావడంతో, భవిష్యత్తులో మరిన్ని పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు సింగరేణి యాజమాన్యం వివరించింది.

## కెనాల్లో పిచ్చి మొక్కలతో పంటలు పండేదేలా



**మంచిర్యాలరూరల్ మే21(ప్రజాజ్యోతి)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి గ్రామంలోని కొత్తపల్లి శివార్లో ఉన్న వ్యవసాయ భూములకు ప్రధానంగా వర్షాధారమే నీటి వనరుగా మారింది.వర్షాకాలంలో సాగు చేసే పత్తి,వరి పంటలకు కడం కెనాల్ ద్వారా నీరు అందిస్తున్నప్పటికీ,ప్రస్తుతం ఆకెనాల్‌లో పిచ్చి మొక్కలు,చెత్తాచెదారం పెరిగిపోవడంతో నీటి ప్రవాహం సజావుగా సాగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వేంపల్లి గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో ఇరిగేషన్ అధికారులు ఉపాధి హామీ పథకం పనుల ద్వారా కెనాల్‌లలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచినట్లు స్థానికులు తెలిపారు.కాని ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి రావడంతో ఉపాధి హామీ పనులు చేపట్టే అవకాశం లేకపోవడంతో కెనాల్‌ల నిర్వహణ నిలిచిపోయిందని రైతులు పేర్కొంటున్నారు.ఈనేపథ్యంలో వర్షాకాలం ప్రారంభానికి ముందే ఇరిగేషన్ అధికారులు స్పందించి కడం కెనాల్‌లో పెరిగిన పిచ్చి మొక్కలు,వెదురు పొదలు, చెత్తాచెదారాన్ని తొలగించి కెనాల్‌ను శుభ్రపరచాలని,తద్వారా రైతుల పంటలకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# రైతుల పక్షాన బీఆర్ఎస్

## వడ్ల కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని రాస్తారోకో



**జైపూర్ మే 21 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రైతుల సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.టేకుమట్ల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు అక్కడి రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పెద్ద ఎత్తున పేరుకుపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలు కురిసే అవకాశాలు ఉండటంతో ధాన్యం తడిసి నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి, కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.అనంతరం ఇందారం గ్రామం వద్ద రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జైపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో పది రోజులలోపు వడ్ల కొనుగోళ్లు ప్రారంభించకపోతే రైతుల తరపున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోవ లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



**ఆసిఫాబాద్ మే 21 (ప్రజా జ్యోతి)** వేసవి ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కోవ లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆసిఫాబాద్ పట్టణంలో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు, ప్రయాణికులకు చల్లని అంబలిని అందజేస్తూ వేసవి వేడిమి నుంచి ఉపశమనం కలిగించే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వేసవిలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే పానీయాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు పొన్నాల నారాయణ,మాటూరి జయరాజ్, దూదల అశోక్, అరుణ, ప్రవీణ్ దాస్, తిరుపతి తదితరులు పాల్గొని ప్రజలకు అంబలి పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు

## ఎండల తీవ్రతలో ఓపెన్ కాస్ట్ కార్మికులకు రక్షణ కల్పించాలి

**ఏఐటీయూసీ శ్రీరాంపూర్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమరయ్య**



**మంచిర్యాల, 21, మే (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీల వరకు నమోదవుతున్న నేపథ్యంలో సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐటీయూసీ శ్రీరాంపూర్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమరయ్య తెలిపారు. మండుతున్న ఎండల్లో పని చేయడం వల్ల కార్మికుల ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కార్మికుల పనివేళల్లో వెంటనే మార్పులు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఉదయం చల్లని సమయాల్లో పనులు నిర్వహించి, మధ్యాహ్నం తీవ్ర ఎండ సమయంలో పనులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు తగిన విశ్రాంతి సమయం కల్పించాలని సూచించారు.అదేవిధంగా గనుల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు సమృద్ధిగా అందించాలని డిమాండ్ చేశారు. వేడి తీవ్రత కారణంగా కార్మికులు డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఆరోగ్య పరిరక్షణ చర్యలు అత్యవసరమని పేర్కొన్నారు.ఓపెన్ కాస్ట్ గనుల్లో సరైన విశ్రాంతి షెడ్లు, చల్లని తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కోరారు. కార్మికుల ప్రాణ భద్రతకు యాజమాన్యం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.కార్మికుల సమస్యలను వెంటనే గుర్తించి, పనివేళల మార్పుపై సింగరేణి యాజమాన్యం తక్షణ నిర్ణయం తీసుకోవాలని మోత్కూరి కొమరయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్మికుల ఆరోగ్యం కాపాడటం సంస్థ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

## అప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం.



**జన్నారం,మే21(ప్రజాజ్యోతి)**ఇటీవలేనూతనంగా నియామకమైన తెలంగాణ రాష్ట్ర డిసిసి సహకార బ్యాంక్ అప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ ను గురువారం రోజున ఏ డి సి సి జన్నారం బ్యాంక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంక్ మేనేజర్ అశ్విన్ కుమార్, బ్యాంకు సిబ్బంది అనిల్, సాగర్, అనిత, లావణ్య ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## లేబర్ కోడ్ అమలుకు కోల్ ఇండియా మార్గదర్శకాలు జారీ

**డైరెక్టర్ (ఎచ్. ఆర్ ) అన్ని కంపెనీల సీఎండీలకు లేఖ**

**ప్రతి అనుబంధ కంపెనీలో నోడల్ అధికారి నియామకం**




**మంచిర్యాల, 21, మే (ప్రజా జ్యోతి):**దేశవ్యాప్తంగా కొత్త కార్మిక చట్టాల (లేబర్ కోడ్స్) అమలును సులభతరం చేయడానికి కోల్ ఇండియా తన అనుబంధ సంస్థలకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మేరకు కోల్ ఇండియా డైరెక్టర్ (మానవ వనరులు) డాక్టర్ వినయ్ రంజన్, బీసీసీఎల్, ఈసీఎల్, సీసీఎల్ సహా అన్ని అనుబంధ కంపెనీల సీఎండీలకు అధికారిక లేఖ ను పంపించింది.భారత ప్రభుత్వం గతంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేస్తూ నాలుగు కొత్త లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఈ చట్టాలు 2025 నవంబర్ 21 నుంచి అమలులోకి వచ్చిన నేపథ్యంలో, వాటి అమలుపై అన్ని విభాగాలు సమగ్ర చర్యలు చేపట్టాలని కోల్ ఇండియా సూచించింది.కొత్త కార్మిక చట్టాలకు అనుగుణంగా ఉద్యోగులు, అధికారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, సామర్థ్య పెంపుదల కార్యక్రమాలు నిర్వహించాలని సంస్థ ఆదేశించింది. అలాగే ట్రేడ్ యూనియన్లు, కాంట్రాక్ట్ కార్మిక ప్రతినిధులు తదితర భాగస్వాములతో చర్చలు జరిపి అమలులో ఎదురయ్యే సమస్యలను ముందుగానే పరిష్కరించాలని తెలిపింది.ప్రస్తుతం అమలులో ఉన్న విధానాలు, పత్రాలు, పరిపాలనా వ్యవస్థలను సమీక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించింది. కొత్త లేబర్ కోడ్స్‌కు అనుగుణంగా అవసరమైన మార్పులు, సంస్కరణలు చేపట్టాలని కంపెనీలకు దిశానిర్దేశం చేసింది.అదేవిధంగా ప్రతి అనుబంధ కంపెనీలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, లేబర్ కోడ్స్ అమలును పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించాలని కోల్ ఇండియా స్పష్టం చేసింది. కార్మిక చట్టాల అమలు ప్రక్రియ పారదర్శ కంగా, సమర్థవంతంగా కొనసాగేందుకు ఈ చర్యలు కీలకమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

## గుండెల నిండా బాధతో కార్మికులు తమ సమస్యలను చెబుతున్నారు

**టీబీజీకేఎస్ కన్వీనర్ కేంగర్ల మల్లయ్య**



**మంచిర్యాల, 21, మే (ప్రజా జ్యోతి):** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) చేపట్టిన “బాయిబాట” కార్యక్రమం లో భాగంగా ఆర్జీ–2 ఏరియా వర్క్‌షాప్‌ను టీబీజీకేఎస్ కన్వీనర్ కేంగర్ల మల్లయ్య సందర్శించారు. కోరుకొప్పుల శ్యాం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్లయ్యకు కార్మికులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడిన కేంగర్ల మల్లయ్య, ఒకప్పుడు వర్క్‌షాప్ మొత్తం కార్మికులతో కళకళలాడేదని, ప్రస్తుతం అక్కడ కార్మికుల ముఖాల్లో ఆనందం కన్నా భయం ఎక్కువగా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. “డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ కొనసాగుతుందా లేదా అన్న అనిశ్చితి కార్మికుల్లో నెలకొంది. గుండెల నిండా బాధతో కార్మికులు తమ సమస్యలను చెబుతున్నారు” అని అన్నారు. ప్రస్తుతం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై యూనియన్లు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, కానీ కొన్ని యూనియన్లు పైరవీలకే పరిమితమై కార్మికుల భవిష్యత్తు, కంపెనీ అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ముదిగిరి మల్లేష్, తాండ్ర సత్యనారాయణ, బోడ ఐలయ్య, రామగిరి విజయభాస్కర్, దొడ్ల సతీష్, నాగుల మోహన్‌రావు, చిగురుపెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిల నియామకం




**మంచిర్యాల, 21, మే (ప్రజా జ్యోతి):** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఇన్‌చార్జిలను నియమించింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. టీ. రామారావు ఈ మేరకు నియామకాల జాబితాను విడుదల చేశారు.పార్టీ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరించే లక్ష్యంతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా నియోజకవర్గాలకు ప్రత్యేక ఇన్‌చార్జిలను నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రకటించిన జాబితా ప్రకారం మంచిర్యాల నియోజకవర్గానికి కౌశిక్ హరి, చెన్నూరు నియోజకవర్గానికి తిప్పుండి లింగన్న, బెల్లంపల్లి నియోజకవర్గానికి మిరియాల రాజిరెడ్డిలను ఇన్‌చార్జిలుగా నియమించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి పార్టీ అధిష్ఠానం సూచించినట్లు సమాచారం. ఈ నియామకాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇన్‌చార్జిలు తమ తమ నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తారని పార్టీ ఆశాభావం వ్యక్తం చేసింది. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో కొనసాగనున్నాయని తెలిపింది.

# గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయి

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీబీటీయూ) రాష్ట్ర అధ్యక్షులు మందా నరసింహారావు**



**మంచిర్యాల, 21,మే ( ప్రజాజ్యోతి):** సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య హోదాలో ఉన్న కార్మిక సంఘాలు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతూ, మాయ మాటలతో కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీబీటీయూ) రాష్ట్ర అధ్యక్షులు మందా నరసింహారావు విమర్శించారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, పెండింగ్ సమస్యల పరిష్కారంలో ఈ సంఘాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ బొగ్గు, విద్యుత్ అమ్మకాల బకాయిలు పెరిగిపోవడంతో సింగరేణి యాజమాన్యం కార్మికులకు జీతాలు చెల్లించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. బొగ్గు ఉత్పత్తికి అవసరమైన యంత్రాలు, పరికరాల సరఫరా సక్రమంగా లేకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గనుల్లో భద్రతా ప్రమాణాలు తగ్గిపోవడంతో ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఓపెన్‌కాస్ట్ గనుల్లో ప్రధాన పనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల శాశ్వత ఉద్యోగుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త ఉద్యోగాల భర్తీ లేకపోవడం, ఖాళీలను భర్తీ చేయకుండా పనిభారం పెంచడం వల్ల కార్మికులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. పదవీ విరమణ చేసిన కార్మికుల కుటుంబాలకు న్యాయం జరగడం లేదని, ఆధారిత ఉద్యోగాల కల్పనలో కూడా జాప్యం కొనసాగుతోందని విమర్శించారు. వేజ్‌బోర్డు ఒప్పందాలు, పెండింగ్ కార్మిక సమస్యల పరిష్కారంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. కార్మికులకు రావలసిన ప్రమోషన్లు, వైద్య రీయింబర్స్‌మెంట్ బిల్లులు, కాలనీల్లో మౌలిక వసతుల సమస్యలు పరిష్కారం కాకపోయినా సంఘాలు స్పందించడం లేదన్నారు. సింగరేణి ఆసుపత్రుల్లో సరిపడా వైద్య సిబ్బంది లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐక్య పోరాటాల పేరుతో ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం కలిసి రావడం లేదని విమర్శించారు. ఏప్రిల్, మే నెలల్లో సమ్మెలు చేపడతామని ప్రకటించిన సంఘాలు చివరకు యాజమాన్యం, ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుని వాటినే విజయాలుగా ప్రచారం చేస్తున్నాయని, అయితే ఆ ఒప్పందాల అమలులో మాత్రం విఫలమవుతున్నాయని మందా నరసింహారావు అన్నారు. కార్మికుల అసలు సమస్యలపై నిజాయితీతో పోరాడే సంఘాలకే కార్మికులు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు





మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్

**మంచిర్యాల, మే 21 (ప్రజాజ్యోతి):** రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అందజేస్తే వాటిని విక్రయించిన డీలర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్ హెచ్చరించారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని విత్తనాలు, ఎరువుల డీలర్లకు గురువారం గుడిపేట గ్రామంలోని రైతు వేదికలో నకిలీ విత్తనాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్లు పాటించాల్సిన నిబంధనలు, ఉల్లంఘనలకు సంబంధించిన చట్టపరమైన పరిణామాలపై పోలీసు శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా అవగాహన కల్పించారు. నకిలీ విత్తనాలు విక్రయించిన డీలర్లతో పాటు వాటిని తయారు చేసిన కంపెనీలపై కూడా కఠిన చర్యలు తీసుకునేలా ఉన్న చట్టాలను వివరించారు. ఏసీపీ ఆర్. ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి డీలర్ తమ షాపులకు సంబంధించిన లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. షాపులో ఉన్న స్టాక్‌ను రోజువారీగా నమోదు చేయడంతో పాటు విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్ తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. రైతులకు ఇచ్చే ప్రతి బిల్లుపై రైతు సంతకం తీసుకోవాలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదని హెచ్చరించారు. ఫర్టిలైజర్లు, పెస్టిసైడ్స్‌కు సంబంధించిన ఫారమ్‌లు, పీసీలు లైసెన్సులో నమోదు చేయించుకోవాలని, విత్తనాలకు సంబంధించిన సోర్స్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. షాపులో ఉన్న సరుకు మరియు స్టాక్ రిజిస్టర్ మధ్య ఎలాంటి తేడాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన విత్తనాలు, ఎరువులు విక్రయించరాదని స్పష్టం చేశారు. ప్రతి స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్‌పై మండల వ్యవసాయ అధికారి అటెస్టేషన్ చేయించుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి స్టాక్ రిపోర్టును మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రమణమూర్తి, హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్, లక్సెట్టిపేట ఎస్సై సురేష్ కుమార్, జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్, వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

## వాంకిడి మాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా వాడై బాబురావు, ప్రధాన కార్యదర్శిగా వాడై జ్యోతిబా**



**ఆసిఫాబాద్ మే 21 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని మాలి సంక్షేమ సంఘం భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో వాంకిడి మండల మాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాలి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుర్నూలే నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంతరావు, జిల్లా అధ్యక్షుడు సండే వాసు హాజరయ్యారు. మండల అధ్యక్షుడిగా వాడై బాబురావు, ప్రధాన కార్యదర్శిగా వాడై జ్యోతిబా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దివాకర్, ఉమేష్, బాపూరావు, ప్రచార కార్యదర్శిగా సుధాకర్ పురుషోత్తం, సంయుక్త కార్యదర్శిగా రమేష్ రాజ్‌కుమార్, కోశాధికారిగా బెండారే కృష్ణాజీ ఎన్నికైనట్లు రాష్ట్ర నాయకులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘ నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వాడై బాబురావు, కార్యదర్శి వాడై జ్యోతిబా మాట్లాడుతూ మాలి సంక్షేమ సంఘం అభివృద్ధికి, సామాజిక సేవకు కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాలి సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

## వేతన రోదనలతో ఉద్యోగుల కంటనీరు

**మంచిర్యాలరూరల్ మే21(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న చెక్‌పోస్ట్ సెక్యూరిటీ గార్డుల జీవితాలు దయనీయ స్థితికి చేరుకున్నాయి.ప్రభుత్వ శాఖల ఆదాయానికి కాపలా కాస్తున్న ఈగార్డుల కడుపు మాత్రం ఖాళీగానే ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఒకవైపు పంటల రవాణాపై పన్ను రుసుములు వసూలు చేస్తూ ప్రభుత్వ ఖజానాకు ఆదాయం తెచ్చిపెడుతుండగా,మరోవైపు తమకే జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు15 సంవత్సరాల క్రితం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష ఫలితాల ఆధారంగా నియమించబడిన ఈసెక్యూరిటీ గార్డులు వేంపల్లి చెక్‌పోస్ట్‌తో పాటు జిల్లా మార్కెటింగ్ శాఖ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు.ప్రతి నెల రూ.16 వేల నుండి రూ.18 వేల వరకు వేతనం రావాల్సి ఉండగా,గత ఏడాది కాలంగా ఒక్క రూపాయి కూడా అందలేదని తెలిసింది. "డ్యూటీలు మాత్రం రెగ్యులర్... జీతాలు మాత్రం జీరో" అన్నట్లుగా పరిస్థితి మారిందని బాధితులు వాపోతున్నారు. అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నామని,పిల్లల చదువులు,ఇంటి అద్దెలు నిత్యావసరాలు కూడా భారంగా మారాయని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. జిల్లా మార్కెటింగ్ శాఖలో పూర్తి స్థాయి జిల్లా అధికారి లేకపోవడం,ఇన్‌చార్జ్ వ్యవస్థ కొనసాగుతుండటం వల్లే తమ సమస్యలు పట్టించుకునే వారు లేరని సిబ్బంది ఆరోపిస్తున్నారు. కార్యాలయ సెక్రటరీ కూడా స్పందించకపోవడంతో ఎవరి వద్ద న్యాయం కోరాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆదాయానికి కాపలాదారులుగా పనిచేస్తున్న తమకు కనీస వేతన భద్రత కూడా లేకపోవడం దురదృష్టకరమని వారు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పెండింగ్ జీతాలను విడుదల చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని సెక్యూరిటీ గార్డులు వేడుకుంటున్నారు.

# తీవ్ర ఎండల మధ్య గిగ్ కార్మికుల జీవన పోరాటం

ఆళవందార్ వేణు మాధవ్



మంచిర్యాల, 21, మే (ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ డెలివరీ సేవలు, యాప్ ఆధారిత రవాణా వ్యవస్థలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో లక్షలాది మంది యువకులు, మహిళలు గిగ్ కార్మికులుగా జీవనం సాగిస్తున్నారు. ఆహార సరఫరా, ఈ-కామర్స్ డెలివరీలు, క్యాబ్ సేవలు, పార్సిల్ రవాణా వంటి రంగాలలో పనిచేస్తున్న వీరు నగర జీవన వ్యవస్థలో కీలక భాగస్వాములుగా మారినా, వారి కష్టాలు మాత్రం ఇప్పటికీ పట్టించుకునే స్థాయికి రాలేదని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ ఆందోళన వ్యక్తం చేశారు.వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల మధ్య గిగ్ కార్మికులు ఎదుర్కొంటున్న పరిస్థితులు మరింత ఆందోళనకరంగా మారాయని తెలిపారు. 2024లో నమోదైన తీవ్రమైన హీట్‌వేవ్ సమయంలో అనేక మంది డెలివరీ కార్మికులు గంటల తరబడి మండే ఎండలో పనిచేయాల్సి వచ్చిందన్నారు. కొంతమంది కార్మికులు విరామం తీసుకుంటే వేతన కోతలు, యాప్ పెనాల్టీలు విధించబడిన ఘటనలు వెలుగులోకి వచ్చాయన్నారు. చాలామంది గిగ్ కార్మికులకు తాగునీరు, నీడ, విశ్రాంతి స్థలం, మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. ముఖ్యంగా మహిళా గిగ్ కార్మికులు భద్రత, ఆరోగ్యం, విశ్రాంతి సదుపాయాల కొరత వల్ల మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తీవ్రమైన ఎండలు కార్మికుల ఆరోగ్యం, పనితీరు, ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నప్పటికీ, ప్రభుత్వ చర్యలు మాత్రం సలహాలకే పరిమితమవుతున్నాయని విమర్శించారు. 2025లో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ గిగ్ కార్మికుల రక్షణ కోసం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసిందని, భద్రతా కిట్లు అందించడం, మధ్యాహ్నపు వేళల్లో విరామాలు కల్పించడం, అవసరమైతే పని నిలిపివేయడం వంటి సూచనలు చేసినప్పటికీ అవి చట్టబద్ధం కాకపోవడంతో అమలు లోపిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా గిగ్ కార్మికుల రక్షణ కోసం పలు కీలక డిమాండ్లు చేశారు. తీవ్రమైన ఎండ సమయంలో తప్పనిసరి విశ్రాంతి విరామాలు కల్పించాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పని నిలిపివేయాలని కోరారు. ప్రతి రెస్టారెంట్, షాప్ వద్ద తాగునీరు, విశ్రాంతి స్థలం, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఈ సదుపా యాలు లేని సంస్థలతో యాప్ ఆధారిత కంపెనీలు ఒప్పందాలు చేసుకోకూడదని సూచించారు. నేటి డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో గిగ్ కార్మికుల సేవలు లేకుండా నగర జీవనం సజావుగా సాగదని, అయితే వారి ఆరోగ్యం, భద్రత, గౌరవప్రదమైన పని పరిస్థితులను నిర్లక్ష్యం చేయడం సామాజిక అన్యాయం అవుతుందని ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. ఒకవైపు కంపెనీలు భారీ లాభాలు ఆర్జిస్తుండగా, మరోవైపు కార్మికులు మండే ఎండలో ప్రాణాలను పణంగా పెట్టి పని చేయడం బాధాకరమని అన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యం

## పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మి నారాయణ








మంచిర్యాల, 21, మే (ప్రజాజ్యోతి): వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మి నారాయణ అన్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసే లక్ష్యంతో బీజేపీ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రశిక్షణ శిబిరం బుధవారం జిల్లా కేంద్రంలోని హోటల్ సుచిత్ర ఇన్‌లో ప్రారంభమైంది. భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ రెండు రోజుల జిల్లా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది . ఇందులో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బూత్ స్థాయి వరకు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే పార్టీ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. పార్టీ శిక్షణ శిబిరాల ద్వారా కార్యకర్తల్లో రాజకీయ అవగాహనతో పాటు ప్రజా సమస్యలపై పోరాడే స్ఫూర్తి పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, కన్నం యుగదీశ్వర్, దుర్గం అశోక్, ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## చింతగూడ వద్ద బస్ ఆపాలని వినతి.




జన్నారం,మే21(ప్రజాజ్యోతి)జన్నారం మండలంలోని చింతగూడ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సు ఆపాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సుతారి సుమలత వినయ్ గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.చింతగూడ గ్రామంలో పురాతనమైన,భక్తుల కోరికలు తీర్చే మహాలక్ష్మి అమ్మవారి ఆలయం ఉందని,ఈ ఆలయానికి మొక్కులు తీర్చుకోవడానికి,అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ రాష్ట్రాల నుండి,జిల్లాల నుండి, మండలాల నుండి భక్తులు ఇక్కడికి వస్తారు కావున చింతగూడ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్ ఆపాలని కోరారు.

## ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ పాత్ర చిరస్మరణీయము

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్పి మధుకర్

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం





మంచిర్యాల, 21 ,మే (ప్రజాజ్యోతి): ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ పాత్ర చిరస్మరణీయమని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్పి మధుకర్ అన్నారు. మాజీ ప్రధానమంత్రి, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీసీసీ కార్నర్ వద్ద మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్పి మధుకర్, డిప్యూటీ మేయర్ సళ్ల రమ్య మహేష్‌లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకు న్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశంలో తీసుకువచ్చిన సంస్కరణలు, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అమలు చేసిన పథకాలు దేశాభివృద్ధికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, నస్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నూకల రమేష్, వివిధ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా, యువజన, మైనార్టీ, రిటైర్డ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌కు స్టేట్ యూనివర్సిటీ మంజూరు చేయాలి

## సీఎం పర్యటనలో ప్రకటించాలి : పీఎస్‌యూ డిమాండ్

**ఆసిఫాబాద్ మే 22 ప్రజా జ్యోతి** జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో జిల్లాకు స్టేట్ యూనివర్సిటీతో పాటు ఉన్నత విద్యాసంస్థలు మంజూరు చేయాలని ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ (పీఎస్‌యూ) డిమాండ్ చేసింది. గురువారం ఆసిఫాబాద్‌లో పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాకు ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల, అగ్రికల్చర్ కళాశాల, హార్టికల్చర్ కళాశాల, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు మంజూరు చేయాలని కోరారు. నూతనంగా ఏర్పడిన ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా లేదని, ఉన్నత విద్యా సంస్థలు లేకపోవడంతో విద్యార్థులు డ్రాపౌట్లుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు సమస్యలకు నిలయాలుగా మారాయని, హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు లేవని పేర్కొన్నారు. అద్దె భవనాల్లో




కొనసాగుతున్న గురుకులాలు, సంక్షేమ వసతిగృహాలకు పక్కా భవనాలు మంజూరు చేసి వెనుకబడిన ఆసిఫాబాద్ జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ సబ్ క్యాంపస్‌లను జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పూర్తి స్థాయిలో యంత్రాలు వినియోగించుకుంటూ రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలి

### శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

### నాలుగో రోజు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు

**మంచిర్యాల, 21, మే (ప్రజాజ్యోతి):** ఉపరితల గనుల ఉత్పత్తితోనే సంస్థ లాభదాయకంగా కొనసాగుతుందని, అందుకే ఎస్ఆర్పీ ఓసీపీ ఉద్యోగులు అందరూ సమన్వయంతో పనిచేస్తూ పూర్తి స్థాయిలో యంత్రాలను వినియోగించుకొని రక్షణ ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో ఉత్పత్తి, ఉత్పాదకతలో కీలక పాత్ర పోషిస్తున్న ఎస్ఆర్పీ ఓసీపీ, ఎస్ఆర్పీ సీహెచ్పీలలో నాలుగో రోజు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు గురువారం నిర్వహించారు. ఎస్ఆర్పీ ఓసీపీ ఎండీటీ సమావేశానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్ఆర్పీ ఓసీపీలో ఏరియా ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ కన్వీనర్‌గా టీమ్-1 ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా, ఎస్ఆర్పీ సీహెచ్పీలో ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ కూర్మ రాజేందర్ కన్వీనర్‌గా టీమ్-2 ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ఆర్థిక పరిస్థితులు, ఉత్పత్తి, ఉత్పాదకత, డ్రిల్స్, యంత్రాల వినియోగం, నాణ్యత, రక్షణ, ఉద్యోగుల సంక్షేమం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సంస్థ భవిష్యత్తు, కొత్త ప్రాజెక్టుల అవసరం, ఉన్న గనుల మూసివేత పరిస్థితులు, ఇతర సంస్థల నుంచి పెరుగుతున్న పోటీ వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ సూచించారు. గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోతుకూరి కొమురయ్య మాట్లాడుతూ అబ్సెంటీజం సంస్థకు మహమ్మారిలా మారిందని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా విధులకు హాజరవుతూ సంస్థ మనుగడకు సహకరించాలని కోరారు. టీమ్-2 కన్వీనర్ కూర్మ రాజేందర్ మాట్లాడుతూ, సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణపై ఉద్యోగులకు వివరించారు. ఈ సందర్భంగా జీఎం



మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణిలో శ్రీరాంపూర్ ఏరియాకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఉత్పత్తిలో ఈ ఏరియాకు ఎస్ఆర్పీ ఓసీపీ గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. 2024-25 సంవత్సరంలో లక్ష్యానికి మించి ఉత్పత్తి సాధించి రూ.600 కోట్లకు పైగా లాభాలు ఆర్జించిన ఈ గని, గత ఏడాది ఓబీ కాంట్రాక్టు సమస్యల కారణంగా ఆశించిన స్థాయిలో ఉత్పత్తి చేయలేకపోయిందన్నారు. ఇప్పటికే ఒక కాంట్రాక్టు పనులు ప్రారంభమయ్యాయని, త్వరలో మరో కాంట్రాక్టు పనులు కూడా ప్రారంభమవుతాయని తెలిపారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ నూటికి నూరు శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండీటీ టీమ్-1 సభ్యులు ఎన్. సత్యనారాయణ (ఎస్ఓటూ జీఎం), డీజీఎం (ఐఈడీ) రాజన్న, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, ఏజీఎం (ఈ అండ్ ఎం) రమణరావు, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, డీజీఎం (సేఫ్టీ) విజయ్ కుమార్, హనుమాన్ గౌడ్ పాల్గొన్నారు. టీమ్-2 నుంచి ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ కూర్మ రాజేందర్, ఈఈ (ఐఈడీ) సాయి కిరణ్, పీఈ (ఐకే ఓసీ) కృష్ణారావు, డీవై ఎఫ్ఎం (ఫైనాన్స్) నరేష్, అడిషనల్ మేనేజర్లు మహేష్, అమర్‌నాథ్, డీవై పీఎం (పర్సనల్) రాజేష్‌తో పాటు ఎస్ఆర్పీ ఓసీ ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వర్లు, గని మేనేజర్ శ్రీనివాస్, గని రక్షణ అధికారి శ్రీధర్, సీహెచ్పీ ఇన్‌చార్జ్ చంద్రలింగం, అధికారులు, మైనింగ్ స్టాఫ్, సూపర్వైజర్లు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాన్కూర్‌లో ఉచిత వైద్య శిబిరం




**జైపూర్ మే 21 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని కాన్కూర్ గ్రామంలో గురువారం కరీంనగర్‌కు చెందిన మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 150 మందికి పైగా రోగులకు నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ తదితర పరీక్షలు చేసి తక్షణ రోగ నిర్ధారణ చేశారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పండుగలు, సెలవులు అనే తేడా లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అవసరమైతే రోగులను కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించి ఆధునిక వైద్యం అందిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ పూర్ణచేందర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్, శ్రీకాంత్, సిద్ధు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల్లో ఎస్పీ నితిక పంత్ ఆకస్మిక తనిఖీలు

**అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వొద్దు : పోలీసులకు ఆదేశం**



**ఆసిఫాబాద్ మే 21 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రధాన చెక్‌పోస్టులను జిల్లా ఎస్పీ నితిక పంత్ అర్ధరాత్రి నుంచి గురువారం వేకువజాము వరకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగజ్‌నగర్ పరిధిలోని వంజీరి చెక్‌పోస్ట్, రెబ్బెన చెక్‌పోస్ట్, సిర్పూర్(టి) పరిధిలోని వెంకట్రావుపేట చెక్‌పోస్ట్, చింతలమానే పల్లి పీఎస్ పరిధిలోని డబ్బా చెక్‌పోస్ట్, కౌటాల చెక్‌పోస్ట్‌లతో పాటు కౌటాలలోని పశువిక్రయశాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టుల వద్ద నిర్వహిస్తున్న డ్యూటీ పాయింట్ బుక్‌ను పరిశీలించి, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెక్‌పోస్టుల వద్ద ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారింది

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్**

**పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలపై " ప్రజానాట్య మండలి" పాటల సీడీ విడుదల**



**మంచిర్యాల, 21, మే (ప్రజా జ్యోతి):** దేశంలో పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో సామాన్య ప్రజల జీవనం రోజురోజుకు భారంగా మారుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలు అమలు చేస్తూ ప్రజల పై ఆర్థిక భారం మోపుతోందని ఆయన విమర్శించారు. పెరిగిన ఇంధన, గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో రూపొందించిన "ఆకలి యుద్ధం" గీతం సీడీని గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఆవిష్కరించారు. ఈ గీతాన్ని కుప్పర్తి రవి రచించగా, రేగుంట చంద్రశేఖర్, బబ్బెర రాజేందర్, చొప్పదండి కిషన్, కొయ్యల లింగన్నలు గానం చేశారు. ఈ సందర్భంగా కలవేన శంకర్ మాట్లాడుతూ, పెరిగిన ధరల ప్రభావంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను కళారూపాల ద్వారా సమాజానికి తెలియజేయడంలో ప్రజానాట్య మండలి కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఈ సీడీని తెలంగాణ ధూంధాం వ్యవస్థాపక అధ్యక్షులు అంతడుపుల నాగరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్‌తో కలిసి కలవేన శంకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి, మిరియాల రాజేశ్వరరావు, ప్రజానాట్య మండలి గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి పౌల్, సీనియర్ కళాకారులు కొండా జనార్ధన్, శంకరీ అక్క, బియ్యాల ఉపేందర్, రామగిరి అర్జున్, గోడిసెల కృష్ణ, దుర్గం కృష్ణ, నీలాల శ్రీనివాస్, ఎల్తూరి పోచన్న, కోరెల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణతో పాటు ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నార్కోటిక్ డాగ్ స్క్వాడ్, యాంటీ నార్కోటిక్స్ వింగ్, మంచిర్యాల సీసీసీ నస్పూర్ పోలీసులు సంయుక్తంగా గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎస్సై ప్రశాంత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీలు సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్నర్ ప్రాంతం, ఆటో స్టాండ్ పరిసరాలు, సమీప హోటళ్లు, పాన్ షాపులు మరియు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో సాగాయి. తనిఖీల సందర్భంగా ఆటో స్టాండ్ వద్ద ఉన్న వ్యక్తులు, ప్రయాణికుల సామాన్లు, హోటళ్ల పరిసరాలు, పాన్ షాపులు మరియు అనుమానాస్పద ప్రదేశాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం, నిల్వలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్సై తెలిపారు. అలాగే గంజాయి, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని ఎస్సై ప్రశాంత్ అన్నారు.

## పూరిలో విజయవంతంగా ముగిసిన " ఐఎంఢబ్ల్యూఎఫ్ మహాసభలు"

### కార్మికుల సంక్షేమ అంశాలపై పలు కీలక తీర్మానాలపై ఆమోదం




**మంచిర్యాల, 21, మే (ప్రజా జ్యోతి):** ఒడిశా రాష్ట్రంలోని పూరిలో ఈనెల 20, 21 తేదీల్లో జరిగిన ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎంఢబ్ల్యూఎఫ్) మహాసభలు రెండవరోజు గురువారం విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ప్రభావం, బొగ్గుగని కార్మికుల 12వ వేజ్ బోర్డ్ ఏర్పాటు, కార్మికుల సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించి పలు కీలక తీర్మానాలు ఆమోదించినట్లు ప్రతినిధులు తెలిపారు. నాలుగు లేబర్ కోడ్ల అమలు నేపథ్యంలో బొగ్గుగని కార్మికుల 12వ వేజ్ బోర్డ్ ఏర్పాటు జరుగుతుందా లేదా అనే అంశంపై ప్రధానంగా చర్చించారని, 12వ వేజ్ బోర్డ్ అమలుకు కోల్ ఇండియా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకు రావాలని తీర్మానించినట్లు, అలాగే దేశంలోని బొగ్గు గనులను ప్రైవేటీకరించకుండా ప్రభుత్వ రంగ సంస్థలకే కొత్త బొగ్గు గనులను కేటాయించాలని డిమాండ్ చేశారని తెలిపారు . సీపీఆర్ఎంఎస్ కార్డు అమౌంట్‌ను 25 లక్షలకు పెంచాలని, కోల్ మైన్స్ పెన్షన్‌ను పెంచాలని, నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యేంత వరకు దేశవ్యాప్తంగా పోరాటాలు కొనసాగించాలని మహాసభల్లో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సింగరేణి కాలరీస్ నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వాసిరెడ్డి సీతారామయ్య, జాయింట్ సెక్రటరీగా కొరిమి రాజ్ కుమార్, కార్యదర్శిగా ఎస్‌కే బాజీ సైదా, ఉపాధ్యక్షులుగా ఎండి అక్బర్ అలీ లు ఎన్నికయ్యారు. వర్కింగ్ కమిటీ సభ్యులుగా మిర్యాల రంగయ్య, సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, వైవీ రావు, మడ్డి ఎల్లయ్య, వై. రామ్ గోపాల్, వంగ వెంకట్, సలేంద్ర సత్యనారాయణ, ఎస్. తిరుపతి, మోట పలుకుల రమేష్, వీరస్వామి, సాంబశివరావులను ఎన్నుకున్నట్లు వివరించారు.

## నల్లాల ఓదెలు రాజకీయ ప్రస్థానానికి అడ్డు కట్ట ఎవరు..?

### ప్రజా నాయకుడిగా మన్ననలు పొందిన ఓదన్నను రాజకీయాలకు దూరం చేసేది ఎవరు..?

### ఓదన్న మళ్లీ వస్తే కొందరికి కుర్చీలు కదిలిపోతాయా..?

**(ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం)**



**మంచిర్యాల ప్రతినిధి మే 21 ప్రజా జ్యోతి** చెన్నూరు రాజకీయాల్లో నల్లాల ఓదెలు అంటే ఒక ప్రత్యేక ముద్ర. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో గ్రామ గ్రామాన తిరిగి ప్రజల సమస్యలు విన్న నాయకుడిగా ఆయన కు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు అందుబాటులో ఉండే నేతగా "ఓదన్న" పేరు సంపాదించుకున్నారు. రాజకీయాలకు అతీతంగా సహాయం చేసే వ్యక్తిగా బడుగు, బలహీన వర్గాల్లో నేటికీ ఆయనకు అభిమాన వర్గం తగ్గలేదు.అయితే ఇలాంటి ప్రజా నాయకుడిని రాజకీయంగా అణగదొక్కడానికి ఎవరు ప్రయత్నిస్తున్నారు..? ఓదన్న మళ్లీ ప్రజల్లోకి వస్తే కొందరి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందనే భయమా..? ప్రస్తుతం చెన్నూరు రాజకీయ వర్గాల్లో ఇదే చర్చ సాగుతోంది.ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకుల కంటే, ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకుడిగా ఓదెలుకు ప్రత్యేక స్థానం ఉంది. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగ సమస్యలు, వ్యక్తిగత కష్టాలు వచ్చినప్పుడు "ఓదన్న ఉన్నాడు" అనే ధైర్యం ప్రజల్లో ఉండేదని స్థానికులు చెబుతున్నారు. అందుకే అధికారంలో లేకపోయినా ఆయనకు ప్రజల్లో ఆదరణ ఏమాత్రం తగ్గలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇటీవల చెన్నూరు నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తుంటే ఓదెలు తిరిగి యాక్టివ్ అయితే సమీకరణాలు మారిపోతాయనే అభిప్రాయం బలపడుతోంది. గ్రామస్థాయి నాయకత్వం నుంచి కార్యకర్తల వరకు ఇప్పటికీ ఓదన్నతో టచ్‌లో ఉండటం కొందరు నాయకుల్లో కలవరానికి కారణమైందనే చర్చ నడుస్తోంది.మరోవైపు, ప్రజలకు అందుబాటులో లేని నాయకత్వంపై పెరుగుతున్న అసంతృప్తి కూడా ఓదెలుకు రాజకీయంగా కలిసివస్తోందని చెబుతున్నారు. "మళ్లీ ఓదన్న రావాలి" అనే నినాదం నెమ్మదిగా ప్రజల్లో వినిపించడం వెనుక ఇదే కారణమని స్థానిక రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒకప్పుడు చెన్నూరు రాజకీయాలను శాసించిన నాయకుడిని ఇప్పుడు రాజకీయాలకు దూరం పెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాల వెనుక అసలు శక్తులు ఎవరు..? పార్టీ అంతర్గత రాజకీయాలా..? లేక వ్యక్తిగత స్వార్థ రాజకీయాలా..? అన్నది చర్చనీయాంశమైంది. అయితే ప్రజల్లో బలమైన మద్దతు ఉన్న నాయకుడిని పూర్తిగా రాజకీయంగా అడ్డుకోవడం అంత సులువు కాదని ఓదన్న అనుచరులు స్పష్టం చేస్తున్నారు. ప్రజల కోసం పనిచేసిన నాయకుడికి ప్రజలే అసలైన బలం అని వారు చెబుతున్నారు. చెన్నూరు రాజకీయాల్లో ఓదన్న అధ్యాయం ముగిసిందని భావిస్తున్న వారికీ, ప్రజల్లో పెరుగుతున్న స్పందన కొత్త సంకేతాలు ఇస్తోంది. రానున్న రోజుల్లో నల్లాల ఓదెలు రాజకీయంగా మరింత క్రియాశీలకంగా మారితే చెన్నూరు రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తప్పవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# సోలార్ విద్యుత్ నిల్వతో సింగరేణికి భారీ ఆదా

## రాష్ట్రంలోనే తొలి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ విజయవంతం



**జైపూర్ మే 21:ప్రజా జ్యోతి** సౌర విద్యుత్ ఉత్పత్తిలో మరో ముందడుగు వేస్తూ మిగులు సోలార్ విద్యుత్తును నిల్వ చేసుకుని అవసరమైనప్పుడు వినియోగించే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) ద్వారా సింగరేణి సంస్థ ఆర్థిక లాభాలను సాధిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మందమర్రి ఏరియాలో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్ట్ నాలుగు నెలల్లోనే సత్ఫలితాలు ఇచ్చిందని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. వీటిలో కొంత విద్యుత్తు స్థానిక అవసరాలకు వినియోగించబడుతున్నప్పటికీ, మిగిలిన విద్యుత్తు ఎటువంటి ఆర్థిక లాభం లేకుండా గ్రిడ్‌కు సరఫరా చేయాల్సిన పరిస్థితి ఉండేది.ఈ సమస్యకు పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మందమర్రిలోని 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌కు అనుబంధంగా ఒక మెగావాట్ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ.2.5 కోట్ల వ్యయాన్ని సింగరేణి సంస్థ వెచ్చించింది.నాలుగు నెలల్లో రూ.25 లక్షలకు పైగా లాభం జనవరి నెలలో ప్రారంభమైన ఈ బీఈఎస్ఎస్ యూనిట్ ఇప్పటివరకు స్థానిక అవసరాలకు మించి మిగిలిన 3,35,485 యూనిట్ల విద్యుత్తును నిల్వ చేసి తిరిగి వినియోగించుకుంది. దీని ద్వారా సింగరేణి సంస్థకు రూ.25.66 లక్షల మేర ఆర్థిక లాభం చేకూరింది.ఒక మెగావాట్ సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజ్ యూనిట్ ద్వారా ఇంత భారీ స్థాయిలో విద్యుత్ ఆదా కావడం విశేషంగా భావిస్తున్నారు. ఈ ప్రయోగాత్మక ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో భవిష్యత్తులో మరిన్ని పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను చేపట్టేందుకు సింగరేణి యాజమాన్యం సిద్ధమవుతోంది.పునరుత్పాదక ఇంధన రంగంలో ముందంజ సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ, మిగులు విద్యుత్తును సైతం సమర్థంగా వినియోగించుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సింగరేణి ఈ ప్రాజెక్ట్‌ను అమలు చేసింది. రాష్ట్రంలోనే తొలి అతిపెద్ద బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ విజయవంతం కావడం పునరుత్పాదక ఇంధన రంగానికి కొత్త దిశ చూపిస్తోంది.

# కార్మికుల జీవితాల్లో కొత్త ఆశలను నింపింది

**కనీస వేతనం 16 వేల నుంభి 20 వేలకు పెంపు**

**జూన్ 1 నుంచి అమలు -- కార్మికుల్లో హర్షం**

**ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకరరావు**



మంచిర్యాల, 21, మే (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాన్ని 16 వేల నుంచి 20 వేల వరకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికుల్లో కొత్త ఆశలను నింపిందని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకరరావు అన్నారు. ఐఎన్టీయూసీ సమవేహంలో గురువారం మాట్లడారు .ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలులోకి రానుండటంతో రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించారని, రాష్ట్ర ఉపసంఘం చైర్మన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామిల సహకారంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గత పది సంవత్సరాలుగా కనీస వేతనాలు పెరగకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జెట్టి శంకరరావు తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, జీవన వ్యయాల నేపథ్యంలో ఈ వేతన పెంపు కార్మిక కుటుంబాలకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు. ముఖ్యంగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ రంగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరంగా మారనుందని తెలిపారు . కార్మిక కుటుంబాల విద్య, వైద్యం, గృహ నిర్వహణ వంటి అవసరాలను తీర్చుకోవడంలో ఈ పెంపు కీలకంగా దోహదపడుతుందని తెలిపారు. కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ఈ నిర్ణయం మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కార్మికుల సంక్షేమం పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌లకు శ్రీరాంపూర్ ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్ రావు, గరిగస్వామి, కలవైన శ్యామ్, పి. తిరుపతి రాజు, జీవన్ జోయల్, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, చాట్ల అశోక్, లేగల శ్రీనివాస్, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, పిన్నింటి మల్లారెడ్డి, రెక్కల గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జీవన్ రావు, కారుకూరి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 21, మే (ప్రజా జ్యోతి):** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యానికి సంబంధించిన నగదు చెల్లింపులను సకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఉన్న జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి సందర్శించిన కలెక్టర్ రైతులకు జరుగుతున్న నగదు చెల్లింపు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధరను ఆలస్యం లేకుండా చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయడంతో పాటు ట్యాబ్‌లలో కూడా ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పౌరసరఫరాల శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సమన్వయంతో పనిచేయా లని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టిపిపి ని సందర్శించిన సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్



**జైపూర్, మే 21:** ప్రజా జ్యోతి జైపూర్ మండలం లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి)ను సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా జీఎం (పీసీఎస్ – ఓ అండ్ ఎం)ఎం. మదన్‌మోహన్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్శనలో భాగంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ప్లాంట్ పరిధిలోని సెక్యూరిటీ పోస్టులను తనిఖీ చేశారు.అలాగే మూడో యూనిట్ నిర్మాణ ప్రాంతం, ఏరియా స్టోర్స్, స్క్రాప్ యార్డ్‌లను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎస్టిపిపిలో విధులు నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుదేష్ జకాహర్‌ను కలసి ప్లాంట్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం సీఐఎస్ఎఫ్ కంట్రోల్ రూమ్, మెయిన్ గేట్, మెటీరియల్ గేట్‌లను తనిఖీ చేసి అక్కడి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎం (పీసీఎస్ – ఓ అండ్ ఎం)ఎం. మదన్‌మోహన్, అసిస్టెంట్ కమాండెంట్ సుదేష్ జకాహర్, సీనియర్ ఇన్స్పెక్టర్ ఎం. సత్యనారాయణరెడ్డి, సీఐఎస్ఎఫ్ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

## 11వ డివిజన్‌లో చేయూత, ఆసరా పెన్షన్ లైవ్ ఆథెంటికేషన్ ప్రక్రియ

**పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్ చంద్రయ్య**



**మంచిర్యాల, 21,మే (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత, ఆసరా పెన్షన్‌ల లైవ్ ఆథెంటికేషన్ ప్రక్రియను గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్‌లో అదనపు జిల్లా కలెక్టర్ (లోకల్ బాడీస్) చంద్రయ్య ప్రత్యక్షంగా పరిశీలించారు. సాయి కుంట రోడ్డులో నిర్వహిస్తున్న లైవ్ ఆథెంటికేషన్ కార్యక్రమాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లు, లబ్ధిదారుల హాజరు, సాంకేతిక విధానాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు పెన్షన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సక్రమంగా ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో బాధపడు తున్న వారు సులభంగా ధృవీకరణ పూర్తి చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. లైవ్ ఆథెంటికేషన్ ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రాజ్ కుమార్, 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ, వార్డ్ ఆఫీసర్ రాము తదితరులు పాల్గొన్నారు. అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి పెన్షన్ అందుతున్న విధానం, ధృవీకరణలో ఎదురవుతున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## కార్మికుడికి మెరుగైన వైద్యం 'హైదరాబాద్‌కు రిఫర్ చేసిన ఐఎన్టీయూసీ నాయకులు



**మంచిర్యాల, 21, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు , కేంద్ర ఉపాధ్యక్షులు గరిగె స్వామి ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీ మేకల రాజయ్య లు కలిసి ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎస్ ఆర్ పి –3,3గా జనరల్ అసిస్టెంట్ కార్మికుడు మాలోత్ ప్రేమ్ కుమార్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో అడిగి తెలుసుకున్న నాయకులు, కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు హాస్పిటల్ సూపరింటెండెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేయించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రేమ్ కుమార్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# కోల్ ఇండియా మార్కెటింగ్ విధానాలపై సింగరేణి అధికారుల అధ్యయనం

**కోల్ భవన్‌లో సీసీఎల్––సీసీఐఎల్ అధికారుల కీలక సమావేశం**

**"కోల్ సేతు", "కోల్ ఎక్స్ఛేంజ్", డైనమిక్ ప్రైసింగ్‌పై చర్చ**



**మంచిర్యాల , 21, మే (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్, ఐఆర్టీఎస్, కోల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ (మార్కెటింగ్) ముకేష్ చౌదరిని కోల్ భవన్‌లో కలిసి పలు కీలక అంశాలపై గురువారం విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా కోల్ ఇండియా మార్కెటింగ్ విభాగం సంస్థాగత నిర్మాణం, అధికారుల హైరార్కీ, విధులు, బాధ్యతలు మరియు నిర్వహణ వ్యవస్థపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. డైరెక్టర్ (మార్కెటింగ్) కార్యనిర్వహణకు సహకరించే ఎగ్జిక్యూటివ్ సపోర్ట్ సిస్టమ్, సహాయక అధికారుల ఎంపిక విధానం, వారి బాధ్యతలు, సమన్వయ వ్యవస్థలపై అభిప్రాయాలు పంచుకున్నారు. కోల్ ఇండియా అమలు చేస్తున్న వివిధ మార్కెటింగ్ కార్యక్రమాలు, ఉత్తమ విధానాలు మరియు వాటిని సింగరేణిలో అమలు చేసే అవకాశాలను కూడా పరిశీలించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన "కోల్ సేతు" మరియు రాబోయే "కోల్ ఎక్స్ఛేంజ్" విధానాల ప్రభావం, ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో ఉన్న దీర్ఘకాలిక ఇంధన సరఫరా ఒప్పందాలపై పడే ప్రభావంపై అధికారులు చర్చించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలను మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ విధానంలో కొనసాగించేందుకు అమలు చేస్తున్న డైనమిక్ ప్రైసింగ్ విధానంపై కూడా సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. బొగ్గు నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో, కోల్ ఇండియాకు చెందిన నిర్వాహణలో లేని బొగ్గు బ్లాకులను సంయుక్తంగా నిర్వహించే అంశంపై సింగరేణి––కోల్ ఇండియా సంస్థల మధ్య సహకార అవకాశాలను పరిశీలించారు. అదేవిధంగా, బొగ్గు నాణ్యత మెరుగుదల, ప్రకటించిన గ్రేడ్‌ను కొనసాగించడం, వినియోగదారుల సంతృప్తి పెంపు కోసం కోల్ ఇండియా మరియు దాని అనుబంధ సంస్థలు చేపడుతున్న చర్యలపై సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా ఎన్ఆర్ఎస్ విభాగానికి సంబంధించిన ధరలు, ప్రోత్సాహకాలు, సేవల మెరుగుదల వంటి వినియోగదారుల ప్రత్యేక కార్యక్రమాలపై సమగ్రంగా చర్చ జరిగింది

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు జి.వి. శ్యాం ప్రసాద్ లాల్**





**మంచిర్యాల, 21, మే (ప్రజా జ్యోతి):** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించా లని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచాలకులు జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, డి.సి.ఎం.ఎస్., రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రవాణా గుత్తేదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రైతుల వివరాలను ట్యాబ్‌లలో స్పష్టంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు, నిల్వ, రైస్ మిల్లులకు తరలింపు, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, హమాలీల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం జైపూర్ మండలం షెట్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మండల కేంద్రంలోని సుముఖ రైస్ మిల్లు గోదాములను సందర్శించి ధాన్యం దిగుమతి, సి.ఎం.ఆర్. ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మజ్జిగ, పండ్ల పంపిణీ

**కెరమెరి మే 21 ప్రజా జ్యోతి** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంలో రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మజ్జిగ, పండ్లను పంపిణీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా రోగులు, వారి బంధువులకు ఉపశమనం కలిగించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ దేశంలో ఆధునిక సాంకేతిక విప్లవానికి నాంది పలికారని, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలిచిన నాయకుడిగా ఆయనను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాగ్మారే శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు సాజిద్ దేశముఖ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాథోడ్ సుదర్శన్, సుజాయిత్ ఖాన్, సకారం నాయక్, గిడ్డప్ప, పోర్ల వెంకటేష్, బాపూరావ్, మహమ్మద్, అయూబ్ ఖాన్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జులు వీరే

**మంచిర్యాల , 21, మే (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2026 సంవత్సరానికి గాను బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు నియోజక వర్గాల వారీగా ఇన్‌చార్జులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి ఆర్ ఈ జాబితాను గురువారం విడుదల చేశారు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, కొత్త సభ్యులను పెద్ద ఎత్తున చేర్చుకోవడం లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జుల వివరాల ప్రకారం ..సిర్పూర్ నియోజకవర్గానికి పాటిమీది జగన్ మోహన్ రావు, చెన్నూరు (ఎస్సీ)కు తిప్పని లింగన్న, బెల్లంపల్లి (ఎస్సీ)కు మిర్యాల రాజిరెడ్డి, మంచిర్యాలకు కౌశిక హరి, ఆసిఫాబాద్ (ఎస్టీ)కు తొంగల సత్యనారాయణ, ఖానాపూర్ (ఎస్టీ) కు సుమిత్ర ఆనంద్ తనోబా, ఆదిలాబాద్‌కు రాథోడ్ జనార్ధన్, బోథ్ (ఎస్టీ)కు ఎ. శ్రీకాంత్ రెడ్డి, నిర్మల్‌కు ముల రాజిరెడ్డి, ముధోల్‌కు రఘువీర్ సింగ్‌లను నియమించారు. నియమితులైన ఈ ఇన్‌చార్జులు తమ తమ నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం సూచించింది. త్వరలో మండల, గ్రామస్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు

## కేరమెరిలో జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**తహసీల్దార్‌కు రైతుల వినతి : ఎకరానికి 15 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్**



**కేరమేరి మే 21 ప్రజా జ్యోతి** కేరమెరి, మండల కేంద్రంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గురువారం మండల రైతులు తహసీల్దార్ పి. నాగార్జున గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ రైతులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరమెరి మండలంలో దాదాపు 2వేల ఎకరాల్లో రైతులు జొన్న సాగు చేశారని, ప్రస్తుతం రైతుల వద్ద 30 వేల క్వింటాళ్లకు పైగా జొన్న నిల్వలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎకరానికి 10 క్వింటాళ్లకు బదులుగా 15 క్వింటాళ్ల చొప్పున జొన్నను కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. మండలంలో జొన్న సాగు అధికంగా ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రాన్ని జైనూర్‌లో ఏర్పాటు చేయడం వల్ల రైతులు రవాణాకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జైనూర్‌లో జొన్న కాంటా వేయడానికి 2, 3 రోజుల సమయం పడుతోందని, వాహనాల కిరాయిలు భారమవుతున్నాయని రైతులు వాపోతున్నారు.జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు సమస్యపై తక్షణమే స్పందించి జొన్న కొనుగోలు కేంద్రాన్ని కేరమెరి మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని రాథోడ్ రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రాథోడ్ ఉత్తం నాయక్, రాథోడ్ బాబుసింగ్, రాథోడ్ సుభాష్, రాథోడ్ సకారాం నాయక్, గునాజీ, శివాజీ, గోపాల్, ఫుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ పేపర్ మిల్లులో తక్షణమే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని

## సిర్పూర్ పేపర్ మిల్ కార్మిక సంఘాల జేఏసీ తల పెట్టిన రిలే నిరహారా దీక్షలకు ఐఎన్టియుసి పక్షాన'జిల్లా అధ్యక్షులు,అల్లూరి లోకేష్ పూర్తి మద్దతు:






**మే 21 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ సిర్పూర్(టి) నియోజక వర్గంలోని కాగజ్నగర్ మండలం పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్ కంపెనీ స్టాఫ్ గేట్ ముందు, కార్మిక సంఘాల జేఏసీ తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు ఐఎన్టియుసి పక్షాన ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్ పూర్తి మద్దతు ఇచ్చారు. సిర్పూర్ పేపర్ మిల్ కంపెనీ లో తక్షణమే గుర్తింపు సంగం ఎన్నికలు నిర్వహించాలని, కార్మికులకు కంపెనీ లో కనీస సౌకర్యాలు, కల్పించాలని, స్థానిక నిరుద్యోగ యువతు ఎస్పీఎం కంపెనీ లో ఉద్యోగాలను ఇవ్వాలని, 2018 సంవత్సరంలో విధులలోనికి తీసుకొని కార్మికులకు, తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, కాంట్రాక్టు కార్మికులకు గ్రాట్యుటీ,బోనస్ మిగితా సౌకర్యాలు కల్పించాలని, తలపెట్టిన దీక్షలను సందర్శించి పూర్తి మద్దతు ప్రకటించారు, ఈ కంపెనీ లో జరుగుతున్న అక్రమా లపై జెండాలు పక్కకు పెట్టి, సిర్పూర్ పేపర్ మిల్ ఎజెండగా కార్మికులకార్మిక సంఘాల నాయకులు, వ్యాపారస్థులు,ముఖ్యంగా నిరుద్యోగులు ఈ దీక్షలలో భాగస్వామ్యం కావాలని, కోరారు. ఎస్పిఎం యాజమాన్యం చర్చలు జర్పాలని, దీనికి పూర్తిగా, కంపెనీ యాజమాన్యం బాధ్యత వహించాలని, ఒక్క దిక్కు కాలుష్యాన్ని పెంచుతూ, మరోవిధంగా 100 కోట్లు రాయితీలు తీసుకొని, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించక పోవడం, శోచనీయం అంటూ, కార్మికుల సమస్యలు పరిస్కారం అయ్యేంత వరకు, స్థానిక యువతకు ఉద్యగాలు ఇచ్చేంతవరకు పోరాటలు కొనసాగిస్తా మని ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు, అల్లూరి లోకేష్ సిర్పూర్ పేపర్ మిల్ కంపెనీ యాజమా న్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కలికోట రమణయ్య,జి.రాములు, సి..వెంకటేశం,మోర్లె నానయ్య,జి. వెంకటేశమ్, ఏకే.సింగ్,ఎం.సోన్నాజీ, ఈర్ల సతీష్,బండి శ్రీనివాస్,పొన్న రమేష్ ( నిరుద్యోగ జేఏసీ), కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

## జారిపడి దారుకర్ సురేష్ మృతి



**జైపూర్, మే 21:(ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలో ప్రమాదవశాత్తు జారిపడి హైదరాబాద్‌కు చెందిన దారుకర్ సురేష్ (47) మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నట్లు ఎస్సై భూమేష్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ అసిఫ్‌నగర్‌కు చెందిన దారుకర్ అజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అతని తండ్రి దారుకర్ సురేష్ హైదరాబాద్‌లోని శుభం ఆటో మొబైల్ షాప్‌లో పనిచేస్తున్నాడు.షాప్ యజమానికి రావాల్సిన డబ్బుల వసూళ్ల కోసం మంచిర్యాలకు వచ్చిన సురేష్ తిరుగు ప్రయాణంలో జైపూర్ ఎస్టీపీపీ పవర్ ప్లాంట్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ పక్కన గల ఖాళీ స్థలంలో నడుస్తుండగా జారుడు ప్రదేశంలో కాలు జారి కిందపడినట్లు తెలిపారు. ఈ క్రమంలో అక్కడ ఉన్న బండరాయిపై తలకు తీవ్ర గాయం కావడంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై భూమేష్ తెలిపారు.

## నిరుపయోగంగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాలును

**ఎమ్మార్పీఎస్ కు అప్ప గించాలని ఎమ్మెల్యే కోవాలక్ష్మి కు వినతి పత్రం అందజేసిన**

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ నాయకులు రేగుంట కేశవ రామ్ మాదిగ:**



**మే 21 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిరుప యోగంగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ ను అధికారికంగా ఎమ్మార్పీ ఎస్ కు అప్పగించాలని ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ నాయకులు రేగుంట కేశవరామ్ మాదిగ అనంతరం వారు మాట్లాడుతూ... మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ వృద్ధులు వితంతువులు, వికలాంగులు, ఒంటరిమహిళల పలు రకాల ప్రెస్ మీట్ లు సమావేశాలు నిర్వహించు కోవడానికి ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు.30 సంవత్సరాలుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలో దళిత నేత భారతదేశ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరున ఉన్న కమ్యూనిటీ హాలు మాకు అప్పగించగలరని విజ్ఞప్తి కెసిఆర్. ఉపయో గంగా ఉన్నా ఈ కమిటీ హాల్లో కొంతమంది పేకాట ఆడడం,సాంఘిక కార్యక లాపాలకు అడ్డగా మారిం దనిఅన్నారు. అదేవిధంగా కమిటీ హాలు రూములు కిరాయికి ఇవ్వడం జరుగు తుందని అన్నారు. కాబట్టి నిరుపయోగంగా ఉన్న ఈ డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ కమిటీ హాలును మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో ఎమ్మార్పీఎస్ కు అప్పగించినచో పలు రకాల సామాజిక ఉద్యమ కార్యక్రమాలకు వినియో గించడం జరుగుతుందని అన్నారు. అలాగే జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ వద్ద రేకుల షెడ్లు ప్రహరీ గోడ బాత్రూంలో నిర్మాణం కొరకు దాదాపు 15 లక్షల రూపాయలు మంజూరు చేసి అప్పగిస్తే కమ్యూనిటీ హాలును అభివృద్ధి పథములో ఉంటుందని విజ్ఞప్తి చేశారు.ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయ కులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ,జాతీయ నాయ కులు వినోద్, బాబురావు దత్రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు



**రామకృష్ణాపూర్, మే 21(ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీజోన్, ఏరియా హాస్పిటల్ పరిసరాల్లో పోలీసులు, యాంటీ నార్కోటిక్స్ వింగ్, స్నిఫర్ డాగ్ స్క్వాడ్‌తో గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హోటళుపాన్ షాపులు, అనుమానాస్పద ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి, మత్తు పదార్థాలు, చిన్నపిల్లలకు మత్తు కలిపిన చాక్లెట్లు, గుట్కా, సిగరెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జై శ్రీధర్ హెచ్చరించారు.యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా భవిష్యత్తు కాపాడుకోవాలని సూచించారు. ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఈ తనిఖీల్లో యాంటీ నార్కోటిక్ వింగ్ సిబ్బంది, రామకృష్ణాపూర్ పోలీసులు పాల్గొన్నారు.

## పశువు లకు సరిపడ నీరు,ధానా,గడ్డి, అందే లా చూడాలి, కౌటాల పశువుల విక్రయశాలను పరిశీలించి అధికారు లకు సూచన

**సిర్పూర్(టి) పెద్దబండ చెక్పోస్ట్ ను పరిశీలించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణం గా తనిఖీ చేయాలి**

**ధ్రువ పత్రలు లేని పశువు లను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకో వాలి:**

**విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా వ్యవహ రించి అక్రమ రవాణాను అరికట్టాలి:బిబి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్:**







**మే 21 సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండల కేంద్రంలోని పెద్ద బండ చెక్పోస్ట్ ను అస్మికంగా తనిఖీ చేసి పరిశీలించిన జిల్లా ఎస్పీ నీతిక పత్ మాట్లాడు తూ.. చెక్పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సరైన ధ్రువ పాత్ర లేకుండా పశువులు తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమ రవాణాను అరికట్టడంలో నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. అదేవిధం గా కౌటాల మండలంలోని పశువుల విక్రయశాలను పరిశీలించిన అక్కడి నిర్వాహకులను సంబం ధిత అధికారులకు పలు సూచనలుచేశారు.పశువు లకుసరిపడా నీరు,దాణా, గడ్డి అందించేలా చర్యలు తీసుకోవాలని,వాటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించా రు.అదే విధంగా ఆవుల కొనుగోలు, అమ్మకాలు సంతలలో నిషేధమని స్పష్టం చేశారు. పశువుల రవాణా,విక్రయాలకు సంబంధించిన నిబంధన లను తప్పనిసరిగా పాటిం చాలని అధికారులకు ఆదేశించారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ కార్పొరేషన్ లోన్ లకు దరఖాస్తు చేసుకున్న అర్హత గల వారి ఎంపిక

**పాల్గొన్న అధికారులు సిర్పూర్ (టి) ఎంపీడీఓ పి.సత్యనారాయణ**



**మే 21 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి.సత్య నారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఎస్సీ సబ్ ప్లాన్ కార్పొరేషన్ లోన్లు మంజూరు చేయుటకు మండల కమిటీ ఆధ్వర్యంలో అధికారులతో కలిసి దరఖాస్తు చేసుకున్న అర్హత గల వారికి ఎంపిక ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి. సత్యనారాయణ అన్నారు. అనంత రం ఎంపీడీఓ సత్యనారాయణ మాట్లాడుతూ.... ఎస్సీయాక్షన్ ప్లాన్ 2025- 26 సంబంధిన లోన్లు కొరకు దరఖాస్తు చేసుకున్నా వారికిమండల కమిటీ వారిచే మండల ప్రజా పరి షత్తు కార్యాలయము సిర్పూర్(టి) నందు దర ఖాస్తు తీసుకున్న దరఖాస్తు దారులను ఎంపిక చేశామని అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సుమిత్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రవణ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,ఎస్సీ సబ్ ప్లాన్ కార్పొరేషన్ అధికారి సాయి దీపక్, ఏఈఓ రాథోడ్ విశాల్, పశు వైద్య సిబ్బంది రాజ్ కుమార్, లతో కలిసి దర ఖాస్తు చేసుకున్న అర్హత గలవారికి ఎంపిక నిర్వహించడం జరిగిందని ఎంపీడీఓ, సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఐకెపి సీసీ రాజకుమార్ ఇతరులు పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ తెలిపారు.

## 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల,బాలికలకు వ్యాక్సిన్ వేసుకోవాలి

**చైర్ పర్సన్ అంకం మౌనిక**



**ఖానాపూర్ మే 21 (ప్రజా జ్యోతి )** 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలు నిండిన బాలికలకు ఆరోగ్యం మెరుగుపడేందుకు ప్రత్యేక వ్యాక్సిన్ తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక అన్నారు ఖానాపూర్ పట్టణం గాంధీనగర్ కాలనీలోని బస్తి దవాఖానాలో ఏర్పాటు చేసిన,ఆరోగ్య స్క్రీనింగ్ క్యాంప్ ను మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక సందర్శించారు వ్యాక్సిన్ టీకాలను తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు బాలికలకు వేయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాయకులు బొప్పారపు సత్యవతి,తొడసం ఇందిరా, గొర్రె గంగాధర్ మేష సతీష్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ,బత్తుల లక్ష్మి నారాయణ వైద్య సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్లు, నాయకులు బాలికలు, కాలనీవాసులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# పర్యాటక అభివృద్ధికి యువ ఇన్ఫ్లుయెన్సర్ల భాగస్వామ్యం అభినందనీయం





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, మే 21, (ప్రజా జ్యోతి)** జిల్లాలోని పర్యాటక విశేషాల ను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వినూత్నంగా నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన "99 రోజుల డిజిటల్ టూరిజం ఛాలెంజ్ -- రీల్స్ కాంపిటీషన్" విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గురువారం స్థానిక టి టి డి సి హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ రాజర్షిషా పాల్గొని విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని చారిత్రక దేవాలయాలు, అటవీ ప్రాంతాలు, ప్రకృతి అందా లు, గిరిజన సంస్కృతి, సంప్ర దాయాలు, స్థానిక పండుగల ను డిజిటల్ మీడియా వేదిక గా దేశవ్యాప్తంగా పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా యువత పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఆనందదాయకమన్నారు. పోటీలో పాల్గొన్న ఇన్ఫ్లు యెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు రూపొందించిన వీడియోల నాణ్యత, సమయపాలన, సోషల్ మీడియాలో వచ్చిన అత్యధిక వీక్షణల ఆధారంగా విజేతల ను ఎంపిక చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా ఉపయోగించి జిల్లాలోని పర్యాటక ప్రదే శాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ డిజిటల్ ప్రచారం ద్వారా హైదరాబాద్‌తో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర, దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటకులకు జిల్లా పర్యాటక విశేషాలు చేరువ య్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వినూత్న కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి జిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రథమ బహుమతి: 1.6 మిలియన్లకు పైగా వీ క్షణలు సాధించిన ఆర్.సాయి కృష్ణ,ద్వితీయ బహుమతి: పెందూర్ కిరణ్, తృతీయ బ హుమతి: జె. రవి, తోడసం కై లాష్ సంయుక్త విజేతలుగా ని లిచారు. ఈ పోటీలో పాల్గొన్న ఇతర క్రియేటర్లందరికీ "సర్టిఫి కేట్ ఆఫ్ పార్టిసిపేషన్" అందజేసి వారి కృషిని కలెక్టర్ అభినందించారు. అనంతరం మీడియా ప్రతినిధులకు నూతన అక్రిడిటేషన్ కార్డులను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, టూరిజం అధికారి రవి కుమార్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, స్థానిక కళాకా రులు, యూట్యూబ్ ఇన్ఫ్లు యెన్సర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏడుకోల పవన్ కుమార్ నియామకం.



**మందమర్రి టౌన్ మే 21 ప్రజా జ్యోతి**మందమర్రి పట్టణ కాంగ్రెస్ కమిటీలో టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏడుకోల పవన్ కుమార్ నియ మితులైనట్లు కాంగ్రెస్ పార్టీ మంచి ర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గనులు కార్మిక శాఖమంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ లకు పట్టణ ఉపాధ్యక్షు డిగా ఎన్నికైన పవన్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే డీసీసీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంద తిరుమలరెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించి నందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు, కార్మికులు, కుల సంఘాల నాయకులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవం తంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

# విద్యార్థులు వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి





జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 21 ,( ప్రజాజ్యోతి ).**వేసవి శిక్షణా శిబిరాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మామడ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవి) లో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరాన్ని (సమ్మర్ క్యాంప్) జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో విద్యార్థినులకు నేర్పిస్తున్న వివిధ రకాల నైపుణ్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మర్ క్యాంప్ ల ద్వారా విద్యార్థులకు డాన్స్, పాటలు, యోగా, పెయింటింగ్, ఆటలు, కళలు తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారని, విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా ప్రయోగాత్మకంగా పాఠాలు బోధించారు. కేవలం పుస్తకాల్లోని చదువే కాకుండా, నిత్య జీవితంలో విషయాలను ఎలా అర్థం చేసుకోవాలో ఉదాహరణలతో వివరించారు. అనంతరం విద్యార్థినులకు కొన్ని ప్రశ్నలు వేసి, వారి విద్యా సామర్థ్యాలు, నైపుణ్యాలను పరీక్షించారు. బాలికలు ఉత్సాహంగా సమాధానాలు చెప్పడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. వేసవి సెలవులను వృథా చేయకుండా, ఇలాంటి శిక్షణా శిబిరాల ద్వారా కొత్త విషయాలను నేర్చుకుని ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థినుల భద్రత, వారికి అందుతున్న వసతులు, తాగునీరు మరియు భోజన సదుపాయాలపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుడిహత్నూర్ లో రైతులకు.. ఆధునిక వసతులతో మార్కెట్ సౌకర్యం

డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్

వెజిటేబుల్ మార్కెట్ స్థలం పరిశీలన



**గుడిహత్నూర్ మే 21, (ప్రజా జ్యోతి) :** గుడిహత్నూర్ మండల కేంద్రంలో రైతులకు ఆధునిక వసతులతో కూడిన మార్కెట్ సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ పేర్కొన్నారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలో మంజూరయినా మోడల్ వెజిటేబుల్ మార్కెట్ నిర్మా ణ స్థలాన్ని గురువారం ఆయన స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ప్రజలు, కూరగా యలు, ఇతర పంటలు సాగు చేస్తున్న రైతుల అవస రాలకు అనుగుణంగా సువిశాలమైన, అన్ని హంగుల తో కూడిన వెజిటేబుల్ మార్కెట్ నిర్మిస్తున్నామని చెప్పారు. స్థానిక ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందుల ను అధిగమించేందుకు ఈ మోడల్ మార్కెట్ నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మార్కెట్ నిర్మాణంతో ఉద్యోగ అవకాశా లతో పాటు మండలంలో నూతన ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీల, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మల్యాల కరుణాకర్ మండల కాంగ్రెస్ నాయకులు నాగనాథ్ అప్ప, అంకత్ రవి, కరాడ్ బ్రహ్మానందం, ఆడే జైపాల్, మహేందర్, జాదవ్ రాధే శ్యామల, చిట్యాల గంగన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 21 ,( ప్రజాజ్యోతి ).**జిల్లా స్థాయి "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమ నిర్వహణపై, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేపటి రోజున కలెక్టరేట్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించాలని పేర్కొన్నారు. సరిపడిన సీటింగ్ ఏర్పాటు చేయాలని వివరించారు. కార్యక్రమానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలని అన్నారు. 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వివరిస్తూనే, రాబోయే రోజుల్లో చేయబోయే పనుల గురించి వివరాలను తెలియజేయాలని చెప్పారు. వివిధ పథకాలు జిల్లా ప్రజలకు పొందిన లబ్ధి వివరాలను వివరించాలన్నారు. అనంతరం రేపటి కార్యక్రమానికి సంబంధించి కలెక్టరేట్లో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, సిపిఓ జీవరత్నం, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, విద్యాశాఖ అధికారి భోజన్న, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిడబ్ల్యుఓ వినూత్న, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**సిరికొండ, మే 21, (ప్రజా జ్యోతి)** సిరికొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ తన చివరి శ్వాస వరకు దేశానికి తన సేవలను అందించా రని కొనియాడారు. ఈ కార్య క్రమంలో సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, కొండాపూర్ స ర్పంచ్ పట్టేపు లక్ష్మణ్ , రాంపూర్ సర్పంచ్ పవార్ ప్రవీణ్, ఉప సర్పంచ్ తోకల రాజు, నాయకులు కంచం లక్ష్మణ్, ఆలం, ఎల్లన్న, శ్రావణ్, జావీద్, సాజీద్ లు పాల్గొన్నారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 21 ,( ప్రజాజ్యోతి ).**జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో కొనసాగుతున్న వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటి వరకు జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం, తూకం వేసిన ధాన్యం ఎంత ఉందో వాకబు చేశారు. తగినంత మంది హమాలీలు, లారీల ద్వారా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని గోదాములకు తరలిస్తూ ఉండాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియలో భాగమైన ఇండ్ల గణనను పకడ్బందీగా పూర్తి చేయాలి

**రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ భారతి హోలికేరి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 21 ,( ప్రజాజ్యోతి ).**జనగణన ప్రక్రియలో భాగమైన ఇండ్ల గణనను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర జనాభా గణన డైరెక్టర్ భారతి హోలికేరి అధికారులను ఆదేశించారు. జనగణన డైరెక్టర్, హౌస్ లిస్టింగ్ ప్రక్రియ నిర్వహణ గురించి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాల వారిగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ప్రక్రియ ఎక్కడివరకు వచ్చింది అని తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ వివరాలను సమీక్షించారు. ఎటువంటి తప్పులకు తావు లేకుండా, పూర్తి పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. నిర్దేశించిన ప్రశ్నలు ప్రజలకు అర్థమయ్యే లా అడగాలని అన్నారు. ఉన్నతాధికారులు ఇండ్ల గణన ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో కొనసాగుతున్న ఇండ్ల గణనకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. నిర్ణీత సమయానికి, పారదర్శకంగా ఈ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేస్తామని వివరించారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ వీసీ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక



**మామడ మే 22 ( ప్రజా జ్యోతి)**ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు పొన్కల్ పాఠశాలలో అంగన్వాడీ టీచర్స్ తో సమావేశం అయ్యారు ఈ సందేశానికి ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ కుమార్ ,ఓలిఅలాగే విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పాలని తల్లిదండ్రులను కోరడం కోసం ఓలిఉపాధి హామీ పనులకు వెళ్లిన తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనం అందులో ఉండే సౌకర్యాలను వివరించడం వివరించారు.ఈ సంవత్సరం పొన్కల్ గ్రామానికి సంబంధించి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు కూడా ప్రారంభమవుతుండడం శుభసూచకం.. అని ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు యూకేజీ నుండి ఇక్కడే విద్యార్థులకు విద్యను అందించడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని పొన్కల్ కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ కుమార్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శారద,మౌనిక మరియు అంగన్వాడీ టీచర్లు రామ,రాధా, సలోమి,రేణుకా,ఇందిరా తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీ బాసరలో స్పోర్ట్స్, దివ్యాంగుల కోటా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి



**బాసర మే 21 (ప్రజా జ్యోతి)** బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ–ట్రిపుల్ ఐటీ) బాసర క్యాంపస్లో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం కొనసాగు తోంది. ఇందులో భాగంగా బుధవారం స్పోర్ట్స్ దివ్యాంగుల (పీహెచ్) ప్రత్యేక కేటగిరీల విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.ప్రత్యేక కోటా కింద దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సర్టిఫికెట్లను సంబంధిత విభాగాల అధికారులు, వైద్య నిపుణులు, క్రీడా ప్రతినిధులు నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల వైకల్య శాతం, క్రీడా ప్రతిభకు సంబంధించిన జాతీయ, రాష్ట్ర స్థాయి ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం తనిఖీ చేసి ధ్రువీకరణ చేపట్టారు.ఈ సందర్భంగా అడ్మిషన్ల విభాగం కన్వీనర్ మాట్లాడుతూ విద్యార్థులు సమర్పించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, వారు సాధించిన గ్రేడ్లు, క్రీడా ప్రతిభ ఆధారంగా తుది మెరిట్ జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన విద్యార్థులకే సీట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.పరిశీలన ప్రక్రియ అనంతరం ఎంపికైన విద్యార్థుల వివరాలను యూనివర్సిటీ అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తాజా సమాచారం కోసం ఆర్జీయూకేటీ అధికారిక వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్మిషన్ల విభాగం కన్వీనర్, కో–కన్వీనర్, క్రీడా వైద్య విభాగాల అధికారులు, అడ్మిషన్ల సిబ్బంది పాల్గొని వెరిఫికేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు.

## ఆదిలాబాద్ డీసీసీ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

**రాజీవ్ గాంధీ ఆశయాలు యువతకు స్ఫూర్తి**

**మార్కెట్ కమిటీ చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 21 (ప్రజా జ్యోతి)**మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ కుసుమ్ ఆలం,డీ సీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాతతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఆధునీకరణకు, యు వత సాధికారతకు రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీ యమని పేర్కొన్నారు. సమా చార సాంకేతిక రంగ అభివృ ద్ధికి ఆయన వేసిన బాటే నేటి భారతదేశ పురోగతికి పునాది అని తెలిపారు. యువత రాజీవ్ గాంధీ ఆశ యాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్ర జాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావుల మోటార్ల దొంగ అరెస్ట్

**ఖానాపూర్ సిఐ సిహెచ్ అజయ్**



**కడెం, మే 21 (ప్రజా జ్యోతి)** మండలంలో గత కొన్ని రోజు లుగా వ్యవసాయ బావుల వద్ద మోటార్లను ఎత్తు కెళ్తున్న దొంగను పట్టు కున్నట్లు ఖానా పూర్ సిఐ సిహెచ్ అజయ్ తెలిపారు. బుధవారం సాయంత్రం కడెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాకు వివరాలు వెల్లడించా రు. కడెం మండలం పెద్ద బె ల్లాల్ గ్రామానికి చెందిన మైస రాజకుమార్, పాత మద్దిపడ గ గ్రామానికి చెందిన విజిగిరి పుష్ప యొక్క వ్యవసాయ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లి నట్లు కడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు పోలీసుల వి చారణలో భాగంగా నేరస్తుడు కొత్త మద్దిపడగ గ్రామానికి చెందిన ఎలుకలపాట గంగారంగా గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా నిందితుడు 4 మోటార్లను ఎత్తుకెళ్లినట్లు ఒప్పుకొనగా నిందితుని వద్ద ఉన్న నాలుగు వ్యవసాయ బావి మోటార్లను అదుపులోకి తీసుకొని అట్టి మోటార్లను సీజ్ చేసి బాధితు లకు అప్ప జెప్పనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వరస నేరాలకు పాల్పడుతున్నట్లు నిందితుడు ఒప్పుకున్న నేపథ్యంలో కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్కు తరలిస్తు న్నట్లు తెలిపారు. దొంగత నాలకు, ఏలాంటి నేరాలకు పాల్ప డిన చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సిఐ అజయ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సాయి కిరణ్, రాహుల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నా రు.

# ఆదివాసి గిరిజనుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ఆలి కోరి గ్రామపంచాయతీ సమస్యలు వెంటనే పరిష్క రించాలి**

**అదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట గిరిజనుల ధర్నా**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 21, (ప్రజా జ్యోతి)** మారుమూల గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనుల సమస్యలు పరిష్క రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమ య్యాయని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ ఆరోపించారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అలీ కోరి గ్రామపంచాయతీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివాసీల పై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యకాండ, మొండి వై ఖరికి నిరసనగా గురువారం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కా ర్యాలయం ముందు ఆలికోరి గ్రామస్తులతో కలిసి ధర్నాలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ తుడుం దెబ్బ నాయకులు పాల్గొన్నారు. అదిలాబాద్ రూరల్ మండలం ఆలీకోరి గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్డివో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోడం గణేష్ తుడుందె బ్బ రాష్ట్ర అధ్యక్షులు మాట్లా డుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచిన ప్పటికీ ఆదివాసులకు ఇప్పటికి కూడా సరైన రోడ్డు రవాణా మార్గం కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు విఫలమయ్యాయని అన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికి ప్రారంభించకపోవడం ఆదివాసులపై ఈ ప్రభు త్వాలకు ఏ విధంగా వాడు కుంటున్నారు అనేది స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదిలాబాద్ కలెక్టర్ చీజ్ దరి నుండి ఆలికోరి వరకు 30 లక్షలతో బిటి రోడ్డు మంజూరు చేశారని, ఫారెస్ట్ అధికారులు అతి ఉత్సాహంతో ఆ రోడ్డు పనులు నిర్మాణం జరగకుండా అడ్డుకుంటున్నారని, ఇంతకుముందు కూడా ఫారెస్ట్ అధికారుల వల్లనే సమస్య ఏర్పడుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులతో సమీక్షించి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వెంటనే రో డ్డు, బ్రిడ్జి పనులు ప్రారంభించి ఆదివాసులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కి ఆదివాసి హ క్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర జిల్లా కమిటీల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని యెడల ఆదివాసులకు సవతి తల్లి ప్రేమ కనబరిస్తూ ఆదివాసులకు అన్యా యం చేయాలని చూస్తే సహించబోమని, వారం రోజులలోపు ఈ సమస్య పరి ష్కారం దిశ చూపెట్టాలని, లేక పోతే మరో పక్షం రోజు లో కలె క్టర్ కార్యాలయం వద్ద నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోగోడం గణేష్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు తో పాటు వెట్టి మనోజ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్క శేషరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు సలాం వరుణ్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,అనక గంగారాం పటేల్,గ్రామ పటేల్ అలికోరి ఆత్రం గణపతి, డివిజన్ అధ్యక్షులు తోడసం ప్రకాష్, ఆదివాసీ నాయకులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొ న్నారు.

## ఖానాపూర్ లో ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు

**రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**



**ఖానాపూర్ మే 21 (ప్రజా జ్యోతి )** స్వర్గీయ దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు గురువారం ఖానాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు దేశానికి రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని ప్రసంగాల్లో అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు జంగిల్ శంకర్ గౌరె గంగాధర్ ఖానాపూర్ పట్టణ కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యం కౌన్సిలర్ నిమ్మల శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ ప్రతినిధి ధోనికేని దయానంద్ నాయకులు జహీర్ అహ్మద్ జమాల్పురిసి షబ్బీర్ పాషా జన్నారం శంకర్ నేరెల సత్యనారాయణ కడార్ల గంగా నరసయ్య నేత శ్యామ్ ద్యావతి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## త్వరలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు

**పంచాయతీ రాజ్ ఏఇ తుల సతీశ్ కుమార్**

**20 ఎకరాలో సర్వే పూర్తి**



**ఇచ్చోడ మే 21, (ప్రజా జ్యోతి)** బోథ్ నియోజక వర్గంలోని ఇ చ్చోడ మండలం అడేగామ (కే) గ్రామ సమీపంలోయంగ్ ఇండి యా ఇంటిగ్రేడ్ స్కూల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు నిధులు కూడా మంజూరు చేసిందని, త్వరలోనే నిర్మాణ పనులు కూడా ప్రారంచనున్నట్లు పం చాయతీ రాజ్ ఏఇ తుల సతీశ్ కుమార్ తెలిపారు. ఇచ్చోడ మండలంలోని అడేగామ (కే) గ్రామ పంచాయతీ పరిధిలోని భీమన్న గుట్ట శివారు ప్రాంతంలో గురువారం హైదరాబాద్ నుండి వచ్చిన ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ అధికారులు సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడారు. 20 ఎకరాల్లో సర్వే పనులు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిందని త్వర లో పనులు మొదలవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈ ఈ అశోక్, ఇచ్చోడ మండల్ సర్వేయర్ శ్రీనివాస్, అడేగామ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మండిపోతున్న ఎండలు

- 46 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- మధ్యాహ్నం సమయంలో ఎండ ప్రభావం తీవ్రం
- ఉదయం నుంచే వేడెక్కుతున్న వాతావరణం
- రెడ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ







**మామడ మే 21 (ప్రజా జ్యోతి)**భగ్గుమంటున్న ఎండల కారణంగా జనజీవనం అతలాకుతలం అవుతోంది. వారం పదిరోజులుగా ఎండ తీవ్రత అధికంగా ఉంటుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. విపరీతమైన దాహార్తితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సూర్య ప్రతాపం కారణంగా మధ్యాహ్నం సమయంలో ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలంటేనే ప్రజలు జంకాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో క్రమేపీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణశాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావద్దని నిపుణులు హెచ్చరించారు. మధ్యాహ్నం సమయంలో రోడ్లపై జనసంచారం పూర్తిగా తగ్గుముఖం పడుతోంది.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు...**

ఎండలు తీవ్రతరం కావడంతో భూగర్భజలాలు తగ్గుముఖం పడుతున్నాయి. ఈ కారణంగా గోదావరి నదిలో పూర్తిగా నీరు అడుగంటి పోవడంతో బోర్లలో సైతం లోతుల్లోకి వెళ్లాయి. గోదావరిలో నీరు అడుగంటి పోతుండటంతో దాని ప్రభావం నది పరివాహక ప్రాంతాల్లోని బోర్లపైనా పడుతోంది. బోర్లలో నీటి మట్టం లోలోతుల్లోకి వెళ్లింది. దీంతో మోటార్లు ఆన్ చేసిన చాలా సేపటికిగాని నీరు పైకి రావడం లేదు. ఉష్ణోగ్రతలు ప్రమాదకరస్థాయిలో నమోదవుతుండటంతో అక్కడక్కడ కొన్ని చోట్లా తీవ్ర నీటి ఎద్దడి తలెత్తుతోంది. ప్రజలు వాడల్లో ఉన్న పబ్లిక్ బోర్లకు ఏర్పాటు చేసిన మోటార్లపై ఆధారపడుతున్నారు. మూగజీవాలు తాగునీటి కోసం తహతహలాడుతున్నాయి.

**ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి...**

క్రమేపీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల ఉక్కపోత కూడా అధికంగా ఉంటోంది. అలాగే ఇళ్లలోనూ ఉక్కపోతలతో ప్రజలు భానుడి తపనికి ఇండ్లలో కూలర్ల వద్ద సేద తీరుతున్నారు, కూరగాయలు, ఇతర చిరువ్యాపారులు ఎండవేడిమి భరించలేకపోతున్నారు. రోడ్లపక్కన గొడుగులు ఏర్పాటు చేస్తూ తాత్కాలిక ఉపశమనం పొందుతున్నారు. పగటిపూట వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు రోడ్ల పక్కన ఉండే సోడా, జ్యూస్ సెంటర్ల వద్ద సేద తీరుతున్నారు. ఎండల కారణంగా వివిధ రకాల జ్యూస్లు సేవించే వారి సంఖ్య పెరుగుతోంది.ఎండలు తీవ్రం కావడంతో నూతనంగా ప్రారంభమైన నాగదేవత సదర్మట్ బ్యారేజిలో నీటి మట్టం తగ్గిపోయింది.

## మావల పోలీస్ స్టేషన్ సిఐగా బి డి ప్రేమ్ కుమార్

**మర్యాదపూర్వక జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి బాధ్య తల స్వీకరణ**

**అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి లేకుండా, ఆర్థిక నే రాలు, జరగకుండా దృష్టి సారించాలని సూచించిన జిల్లా ఎస్పీ**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 21, (ప్రజా జ్యోతి)** మల్టీ జోన్ వన్ పరిధిలో గత వారం విడుదలైన ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వుల మే రకు ఆదిలాబాద్ ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఉన్న బీడీ ప్రేమ్ కుమార్ గురువారం మావల ఇన్స్పెక్టర్గా బాధ్యతలను జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ కి పూల మొక్క అందజేసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ మావల్ల మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, రాత్రి సమయాలలో గస్తీ మరింత కచ్చితంగా నిర్వహిస్తూ ఆర్థిక నేరాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి కృషి చేయా లని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగ తిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించా రు. మావల ఎస్ హెచ్ ఓ గా శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్ శిక్షణ పూర్తి అయ్యేంతవరకు కొనసాగనున్నారు.

## గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థి కి సియుఈటి పిజి 2026 లో ఆల్ ఇండియా 5వ ర్యాంకు



**ఆదిలాబాద్ బ్యూరో,మే 21 (ప్రజా జ్యోతి),** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థి బింగ్డే శుభం ప్రతి ష్టాత్మకమైన సి యు ఈ టి పి జి ప్రవేశ పరీక్ష 2026 లో ప్రాచీన భారత చరి త్ర సంస్కృతి, పురావస్తు శా స్త్రం విభాగంలో ఆల్ ఇండియా ఐదవ ర్యాంకు సాధించి కళాశాలకు గర్వకారణంగా ని లిచాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శివకృష్ణ ఒక ప్రకట నలో పేర్కొన్నారు. దేశవ్యా ప్తంగా నిర్వహించే కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా ప్రముఖ విశ్వవిద్యాల యాల్లో పీజీ ప్రవేశాలు కల్పించబడుతున్నాయని, ఈ పరీ క్షలో శుభం సాధించిన అద్భు త విజయంలో కళాశాల అధ్యాపకుల కృషి అతని పట్టుదలకు నిదర్శనం. ఈ ఘనత ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని కళాశాల అధ్యా పకులు తెలిపారు. సరైన మార్గదర్శకత్వం, కష్టపడి చదివితే జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనపరచవచ్చునని ఈ విజయం నిరూపించిందని తెలిపారు. బింగ్డే శుభంకు కళాశాల తరపున భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాధించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## వివాదాలను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గం



**సోనాల, మే 21 ( ప్రజాజ్యోతి ) :**తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు మొబైల్ లోక్ అదాలత్ వాహనం వేసవి శిబిరాలు నిర్వహించడానికి సోనాల మరియు చింతలబోరి గ్రామాలకు చేరుకుంది.స్థానిక తహసీల్దార్ కార్యాలయం,జొన్నల కొనుగోలు కేంద్రం వద్ద గ్రామీణ ప్రాంత రైతులకు ,ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చిన్న వివాదాలను ,సాధారణ నేరాలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. పోక్సో ,ఫారెస్ట్ కేసుల గురించి, అనిమల్ క్రూయల్టీ యాక్ట్ ల గురించి తెలయజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం,పబ్లిక్ ప్లేస్ లో మద్యం సేవించడం నేరం అని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు మోటార్ వాహనాలను ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సిర్పూర్ మహేష్, సోనాల గ్రామ సర్పంచ్ యాళ్ళ బిందుజ సుధీర్ రెడ్డి, చింతల బోరి గ్రామ సర్పంచ్ శ్రీరామ్, రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాండ్లీ లో బడిబాట కార్యక్రమం



**బజార్హత్నూర్, మే 21 (ప్రజా జ్యోతి)** బజార్హ త్నూర్ మండల కేంద్రంలోని కాండ్లీ గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా, కాండ్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ అన్నారు. కార్యక్రమంలో పీ. గంగాధర్ అంగన్వాడీ టీచర్ సువర్ణ ఆశ కార్యకర్తలు యస్మని, సవిత తదితరులు పాల్గొన్నారు.

## బజారత్నూర్ పిహెచ్సిలో మాతా శిశు సంక్షేమ కేంద్రమ్ ప్రారంభం

ఎం.పీ గోడెం నగేష్



**బజారత్నూర్ మే 21(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ బజార్ హాత్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మదర్ ఫీడింగ్ సెంటర్ మాత శిశువుల పాలిచ్చే గదిని గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మాజీ జడ్పిటిసి పతంగి బ్రహ్మనందం,ూాజూ చైర్మన్ వెంకన్న, పార్టీ, రైల్వే బోర్డ్ మెంబర్ గణేష్ భోసారె, మండల ఆద్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, మండల నాయకులు మాజి జెడ్పిపిటీసీ కొత్త శంకర్, కేంద్రీ శివ, కనపర్తి చంద్రకాంత్ జాదవ్ రమేష్, మల్లికార్జున్, సూది నందు తోపాటు అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా కె ఫణిదర్

**మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి బాధ్యతల స్వీకరణ**

**మహిళల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అధిక ప్రాధాన్యత కేటాయించాలని సూచించిన జిల్లా ఎస్పీ**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 21, (ప్రజా జ్యోతి)** సాధారణ బదిలీల్లో భాగంగా గతవారం మల్టీజోన్ వన్ ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు జిల్లాలో పలువురు సిఐలు బదిలీ కాగా, అందులో ఆదిలాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వర్తి స్తున్న కె ఫనిధర్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం పోలీసు ముఖ్య కార్యాల యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ని మర్యాదపూర్వ కంగా కలిసి పూల మొక్క అందజేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల పట్ల జరుగు నేరాలను అరికట్టే దిశగా, బాధితులకు న్యాయం జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వ హించాలని తెలిపారు. ఇది వరకే డబ్లు పి ఎస్ ఇన్స్పెక్టర్గా పనిచేసిన ప్రేమ్ కుమార్ మా వల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా బదిలీ అయ్యారు.

## జిల్లా కలెక్టర్ను మర్యాద పూ ర్వకంగా కలిసిన విజయ డైరీ నూతన డిప్యూటీ డైరెక్టర్



**ఆదిలాబాద్ బ్యూరో, మే 21 (ప్రజా జ్యోతి)** విజయ డైరీ నూతన డిప్యూ టీ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో పాల ఉత్పత్తుల అభివృద్ధి, రైతులకు అందించే సేవలు, విజయ డైరీ కార్యక్రమాల పై చర్చించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి



**నేరడిగొండ, మే 21 (ప్రజాజ్యోతి):** మండలంలోని బోరిగం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన జాదవ్ లతబాయి (54) గురువారం వడదెబ్బకు గురై మృతి చెందారు. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రతకు ఆమె ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. గమనించిన కుటుం బసభ్యులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే, పరిస్థితి విషమించడంతో ఆమె చికిత్స పొందు తూ సాయంత్రం కన్నుమూశారు. లతబాయి హఠాన్మరణంతో బోరిగం గ్రామంలో విషాద ఛాయలు అలముకు న్నాయి. సమాచారం అందుకున్న గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో ఆమె నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## చామన్ వాలే బాబా దర్గాను సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, మే 21, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక చౌక్లో గల చామన్ వాలే బాబా దర్గాను ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ ఆ ధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు బోరంచు శ్రీకాంత్ రెడ్డితో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తన్వీర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు కిజర్ పాషా, దర్గా కమిటీ ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**




**ఆదిలాబాద్ బ్యూరో, మే 21 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళి క' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా స్థాయి స్విమ్మింగ్ (ఈత) పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన ఉత్సవంతో అధి కారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వా నికి ఎంతో దోహద పడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగా నే 'ప్లే, పార్టిసిపేట్' అనే విశేష నినాదంతో ఈ స్పోర్ట్స్ డే స్వి మ్మింగ్ కాంపిటీషన్ ను నిర్వ హించడం అభినంద నీయమ ని అన్నారు. విద్యార్థులు, యువత కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లో నూ రాణించాలని పిలుపు నిచ్చారు. ఓటమిని గెలుపు నకు తొలిమెట్టుగా భావించి, నిజమైన క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఉద్బోధించారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రతిభావంతు లైన క్రీడాకారులకు అన్ని విధా లా అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్థానిక క్రీడాకారులు భవిష్య త్తులో జాతీయ, అంతర్జాతీ య స్థాయిలో రాణించి, జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేయా లని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ బండారి అనూష, స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ రాజేశ్వర్, జిల్లా క్రీడల శాఖ అధికారి శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ విభాగాల అధికారు లు, క్రీడా కోచ్లు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పా ల్గొన్నారు.

## రైతులు అధైర్య పడొద్దు.. అందుబాటులో గన్ని బ్యాగులు ..



**సోనాల, మే 21 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలో 30,000 వేలు గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని రైతులు అధైర్య పడొద్దు అని సహకార సంఘం డైరెక్టర్ లోలపు పోశెట్టి అన్నారు.. ఈ కార్యక్రమంలో సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, చింతల్ బోరి సర్పంచ్ శ్రీరామ్, ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్ ,కాంగ్రెస్ నాయకులు భీంరావు పాటిల్, బాశెట్టి. సుదర్శన్,భోజరాజు, రైతులు పాల్గొన్నారు..

## పెంబి మండల కేంద్రంలో మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు



**ఖానాపూర్( పెంబి) మే 21( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజక వర్గం లోని పెంబి మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి గురువారం ఘనంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిసె రమేష్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మల్లేపల్లి సత్యనారాయణ స్వామి నాయకులు స్వప్నల్ రెడ్డి పుప్పాల శంకర్ జగన్ రావు పెంబి మండల కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్విమ్మింగ్ వల్ల సంపూర్ణ ఆరో గ్యం

**ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ అనూష సతీష్**




**ఆదిలాబాద్ టౌన్, మే 21, (ప్రజా జ్యోతి)**నేటి ఉరుకుల పరుగుల జీవి తంలో మానసిక ప్రశాంతతో పాటు శారీరక ధారుఢ్యం కా పాడుకోవడం ఎంతో అవసరమని, ఇందుకు స్విమ్మింగ్అ త్యుత్తమ మార్గమని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సూచించారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పోటీలను స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ తో కలిసి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్తో పాటు ప్రశంస పత్రాలను అం దజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ ఇతర క్రీడల వల్ల శరీరంలోని కొన్ని భాగాలకే వ్యాయమం అవుతుందన్నారు. కానీ స్విమ్మింగ్ చేసేటప్పుడు నీటి ఎదురీతను తట్టుకుంటూ ముందు వెళ్లాల్సి రావడంతో కాళ్లు, చేతులు, ఛాతి, వీపు, పొత్తి కడుపులోని అన్ని ప్రధాన కండరాలు బలోపేతం అవుతా యన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో స్విమ్మింగ్ ఎంతగా నో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నిపుణుల పర్య వేక్షణలో క్రమం తప్పకుండా ఈత సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో డీ వై ఎస్ఓ జక్కుల శ్రీనివాస్, కోచ్లు, క్రీడా కారులు పాల్గొన్నారు.

# కుమ్మరుల సమస్యలపై కలెక్టర్ సానుకూల స్పందన






**ఉచితంగా మట్టి సేకరణకు పూర్తి అనుమతి**

**అటవీ వ్యర్థాల రవాణాకు సహకారం**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 21 (ప్రజా జ్యోతి)**దజిల్లాలోని కుమ్మరుల జీవనో పాధి అభివృద్ధికి జిల్లా యం త్రాంగం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హామీ ఇచ్చారు. గురువారం కలెక్టరే ట్‌లో కుమ్మర సంఘం ప్రతిని ధులతో నిర్వహించిన సమా వేశంలో వారి సమస్యలను ఓపికగా విన్న ఆయన, పరి ష్కారానికి తక్షణ చర్యలు తీ సుకుంటామని తెలిపారు.ప్ర భుత్వ జీవో ప్రకారం జిల్లాలోని కుమ్మరులు చెరువులు, కుంటల నుంచి ఉచితంగా మట్టిని సేకరించుకునే హక్కు ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. మట్టి సేకరణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా సంబంధిత అధి కారులకు ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. మట్టి పాత్రలు కాల్చేందుకు అవసర మైన అటవీ వ్యర్థాల రవాణా పై కూడా ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసి అను మతులు కల్పిస్తామని చెప్పారు.మట్టి రవాణాకు ట్రాక్టర్ల అవసరం ఉందని సంఘం ప్రతి నిధులు కోరగా,రుణ సదుపాయాల ద్వారా ట్రాక్టర్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కుమ్మరుల ఆర్థికాభివృ ద్ధికి తోడ్పడేలా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు, బస్టాండ్ ప్రాంతాల్లో మట్టి కుండలు విక్రయించేందుకు ప్ర త్యేక స్థలాలు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడిం చారు.కుమ్మరుల వృత్తి పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరి స్తుందని ఆయన భరోసా ఇచ్చారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అ ధికారి స్రవంతి, జిల్లా అటవీ శాఖ అధికారి చిన్న విశ్వనాథ్ బుస రెడ్డి పాల్గొన్నారు. కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు రామెల్లి లక్ష్మణ్ తో పాటు ఎటి కియాల పోశెట్టి, ఎండరపురా ములు, రాపెల్లి హన్మండ్లు, నడిపి ఊషన్న తదితరులు పాల్గొన్నారు.

# జొన్నలను మద్దతు ధరకే విక్రయించాలి







**దళారులను నమ్మి రైతులు నష్ట పోవద్దు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 21, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులు తాము పండించిన జొన్న పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకే విక్రయించుకోవాలని, దళారు లను నమ్మి నష్టపోవద్దని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురు వారం జిల్లా బోరజ్ మండలంలోని పిప్పార్వాడ గ్రామంలో నూతనం గా ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియను నిశితంగా పరిశీలించిన కలెక్టర్, రైతులు తీసుకువచ్చిన జొన్నల నాణ్యతను స్వ యంగా తనిఖీ చేశా రు. తేమశాతం, తాలు లేకుండా శుభ్రంగా ఉన్న ధాన్యాన్ని పరిశీలి స్తూ రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాల పై అధికారు లను అడిగి తెలు సుకున్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, నీడ కోసం టెంట్లు లేదా షెడ్ల వ సతిని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదే శించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తె లిపారు. రైతులు తమ పంట ను సరైన ధరకు విక్రయించుకు నేలా ప్రభుత్వం కొనుగోలు కేం ద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రి యలో ఎలాంటి ఆలస్యం లేదా అవకతవకలు జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిం చాలని సూచించారు. రైతులు తమ పంటను తక్కువ ధరలకు దళారులకు విక్రయించి నష్టపోవద్దని, ప్ర భుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా పూర్తి మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ రాజేశ్వ ర్,రవాణా శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రై తులు పాల్గొన్నారు.

## డిజిటల్ పద్ధతిలో జనాభా వి వరాలు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, మే 21, (ప్రజా జ్యోతి)** జాతీయ జనాభా గణన (సెన్సెస్) సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం తన ఛాంబర్‌లో 'సెల్ఫ్ ఎన్యూ మరేషన్' (డిజిటల్ పద్ధతిలో స్వయం నమోదు) ప్రక్రియను పూర్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాల మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్ర మంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని మొబైల్, ఆన్‌లైన్ పోర్ట ల్ ద్వారా తన కుటుంబానికి సంబంధించిన వివరాలను న మోదు చేసుకున్నారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ, దేశ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ ప థకాల అమలు, వనరుల సమర్థ వినియోగానికి జనాభా గణన అత్యంత కీలకమని పేర్కొన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రభుత్వం అందు బాటులోకి తీసుకొచ్చిన 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' విధానం ప్ర జలకు సులభతరంగా ఉండటంతో పాటు సమయాన్ని ఆదా చేస్తుందని తెలిపారు. జిల్లాలోని విద్యావంతులు, యువత, సాంకేతిక పరిజ్ఞా నం కలిగిన ప్రజలు ఈ డిజిటల్ విధానాన్ని వినియోగించుకుని స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.జిల్లాలో వంద శాతం జనాభా గణన పూర్తి చేయడ మే లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ప్రజలందరూ ఈ సర్వే విజయ వంతానికి సహకరించాలని కోరారు. ప్రతి కుటుంబం ఖచ్చిత మైన వివరాలను నమోదు చేయాలని, నిర్దేశిత గడువులోగా జనాభా గణన పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సెన్సెస్ నోడల్ అధికారులు, వివిధ ప్రభు త్వ శాఖల అధికారులు, సి బ్బంది పాల్గొన్నారు.

## మాతా శిశు సంక్షే మమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం

**ఇచ్చోడ లో మదర్ ఫీడింగ్ సెంటర్ ప్రారంభోత్సవం ఎం.పీ జి: నగేష్**




**ఇచ్చోడ, మే 21, (ప్రజా జ్యోతి)** మా తా శిశు సంరక్షణ కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అందు కోసం అనేక అభి వృద్ధి సంక్షేమ పథ కాలు ప్రవేశపెడు తుందని ఆదిలాబాద్ పార్లమెంటు స భ్యులు గోడం నగేష్ స్పష్టం చేశారు. వాటిని సద్విని యో గం చేసుకోవాలని ఆదిలా బాద్ పార్ల మెంట్ సభ్యులు గో డం నగేష్ అన్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మదర్ ఫీ డింగ్ సెంటర్ (మాత శిశువుల పాలిచ్చే గది) ని ప్రారంభించా రు. ఆయన తో బిజెపి జిల్లా అధ్యక్షులు మాజీ జడ్పిటిసి ప తంగి బ్రహ్మానందం పార్టీ, రైల్వే బోర్డ్ మెంబర్ గణేష్ భోసారె, మాజి రైల్వే బోర్డ్ మెంబర్ జి వి. రమణ, మండల అధ్యక్షు లు టెహారే సొనబ, మండల నాయకులు మాజి సర్పంచ్ హారన్ సుభాశ్ పాటిల్, గంగా రం, భీంరెడ్డి, వర్డ్ మెంబర్ చంద్ర శేఖర్, కేంద్రీ శివ, కనప ర్తి చంద్రకాంత్ జాదవ్ రమేష్, మల్లికార్జుణ, నరల శ్రీనివాస్, యెల్మా శ్రీనివాస్ అమ్బేకర్ పాండు, కేంద్రే బాబ్జీ, తోపాటు అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.